

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఆంధ్రప్రదేశ్ తాగునీటి ఎద్దడి దిశగా పయనిస్తోంది. జల్ జీవన్ మిషన్ అమలులో ఏపి 18వ స్థానంలో ఉంది. వైసీపీ ప్రభుత్వం వైఫల్యానికి ఇది స్పష్టమైన నిదర్శనం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన నీటి హక్కు హామీ వుంది.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# రాష్ట్ర భవిష్యత్ కు భరోసాగా మహానాడు



ఎన్టీఆర్ శతజయంతితో నూతనోత్సాహం

దేశ విదేశాలలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

కేడర్ లో పెరిగిన కసి, పట్టుదల

చంద్రబాబు నాయకత్వం, లోకేష్ సారధ్యంతో టిడిపికి కొత్త శక్తి

మరో 4 దశాబ్దాల పాటు టిడిపి అజేయ శక్తిగా వుండేలా ప్రణాళిక

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఖండాంతరాలు లోని 50 దేశాలు, ప్రాంతాలలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు, మినీ మహానాడులు నిర్వహించారు. బెంగుళూరు, హైదరాబాద్, అండమాన్ నికోబార్ వంటి ప్రాంతాలలోనూ ఘనంగా వేడుకలు జరిగాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దాదాపు అన్ని



అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ మినీ మహానాడు లు పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రధానంగా

VIIIలో

# కాపు రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్నాం

## ముఖాముఖి సమావేశంలో యువనేత లోకేష్

జగన్ పాలనలో బలిజలూ బాధితులే!

బలిజలకు పెద్దపీట వేసింది తెలుగుదేశమే

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

యువనేతను చూసేందుకు బారులు తీరిన జనం

జగన్ పాలనలో బలిజలు బాధితులుగా మారారు. తన పిల్లలు విదేశాల్లో చదివితే చాలు, పేద విద్యార్థులు విదేశాల్లో చదవకూడదు అనే దుర్మార్గపు ఆలోచనలో జగన్ విదేశీ విద్య పథకం రద్దు చేశారని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. దొర్నిపాడు క్యాంప్ సైట్ వద్ద బలిజ సామాజికవర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యా ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ మేరకు గతంలో 5శాతం



రిజర్వేషన్లు ఇచ్చాం. జగన్ వచ్చిన వెంటనే కాపులకు ఇచ్చిన

Iలో

**పులివెందుల రౌడీలకు అడ్డుకట్ట వేయాలి: వర్ల రామయ్య**

VIIలో




తరువాత ఆఖరున
మన పీక నొక్కుడు!

# ద్వేషించొద్దు.. దేహీ అనొద్దు

1983 వరకు రాష్ట్రంలో బీసీలు ఓటర్లుగానే ఉన్నారు

సామాజిక న్యాయం జపించే జగన్ రెడ్డి నాలుగేళ్లలో బీసీలను ఏం ఉద్ధరించాడు

బీసీ జనగణనతోనే బీసీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

జోన్-3 బీసీ నేతల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



రాష్ట్రంలో సామాజిక న్యాయం ముసుగులో సామాజిక విద్రోహానికి జగన్ రెడ్డి పాల్పడుతున్నాడు. నాలుగు సంవత్సరాల పాలనంతా బీసీలను అణగదొక్కడం, అక్రమ కేసులు పెట్టడం, హత్యలు చేయడం దిశగానే సాగింది. రిజర్వేషన్లు కుదించి, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి, విద్యా పథకాలు, ఉద్యోగ అవకాశాలు నాశనం చేసి బీసీల బతుకుల్ని బుగ్గిపాలు చేసిన ద్రోహి జగన్ రెడ్డి అని రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన అఖిలపక్ష నాయకులు, కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గుంటూరు నగరంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జోన్-3 అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతులుగా గుర్తించబడ్డ వారికి ప్రోత్సాహం అందించాలని ఎవరైనా చూస్తారు. కానీ జగన్ రెడ్డి మాత్రం వారి నుండి ఎంత వరకు వీలైతే అంత వరకూ లాక్కుందాం. వారిని అణిచివేద్దాం అనేలా వ్యవహరిస్తున్నాడు. ఎన్టీఆర్, చంద్రబాబు, సహా ఎంతో మంది ముఖ్యమంత్రులు

IVలో

# కాపు రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజి తరువాయి)

రిజర్వేషన్లు కట్ చేసాడు. గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్ కి మేము కట్టుబడి ఉన్నాం. రాయలసీమ లో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి టిడిపి ఎంతో కృషి చేసింది. జగన్ కక్ష తో కాపు కార్పొరేషన్ ని నిర్వీర్యం చేసారు. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండవు. టిడిపి రాజంపేట పార్లమెంటు నుండి 12 సార్లు బలిజ వ్యక్తిని పార్లమెంటుకు పంపిస్తే, జగన్ రెడ్డి రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టి బలిజలను వంచించారు. తిరుపతి అసెంబ్లీ సీటును తెలుగుదేశం పార్టీ బలిజలకు కేటాయిస్తే, జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెట్టాడు. టిడిపి హయాంలో ఉప ముఖ్యమంత్రి పదవిని కాపులకిచ్చాం. బలిజ వర్గానికి చెందిన సి.రామచంద్రయ్యను రెండు సార్లు రాజ్యసభ్యుడిగా అవకాశం కల్పించాం. పసుపులేటి బ్రహ్మయ్యను మంత్రి పదవి ఇచ్చాం. చదలవాడ కృష్ణమూర్తికి టీటీడీ ఛైర్మన్ గా నియమించాం. బి.కె.సత్యప్రభను ఎమ్మెల్యే సీటు, ఆమె భర్త ఆదికేశవులు నాయుడుని ఎంపీ చేశాం.

### కాపుల పథకాలన్నీ రద్దుచేసిన జగన్

కాపులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలైన అన్ని పథకాలు జగన్ రద్దు చేశారు. కాపు నేస్తం అంటూ.. అన్ని వర్గాల్లోని మహిళలకు ఇచ్చే పథకాన్నే కాపులకు ప్రత్యేకంగా ఇస్తున్నట్లు చెబుతున్నారు. గతంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3100 కోట్లు ఖర్చు చేశాం. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది కాపు విద్యార్థుల్ని విదేశాల్లో చదివించాం. ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం. కాపు కార్పొరేషన్ ద్వారా 66.50 కోట్లు రుణాలుగా ఇచ్చాం. 33,594 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చాం. ప్రతి జిల్లాలో రూ.5 కోట్లతో కాపు భవన్‌లను నిర్మించాం. కాపు కార్పొరేషన్ రుణాలకు చేసుకున్న 47వేలకు పైగా దరఖాస్తులను వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. కాపులకు కల్పించిన రిజర్వేషన్‌ను రద్దు చేయడం ద్వారా ఉద్యోగాలు కోల్పోయారు. స్కూళ్లు, కాలేజీల్లో రిజర్వేషన్ల ప్రాతిపదికన అందించే వేలాది సీట్లు కాపు విద్యార్థులు కోల్పోయారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపు భవన్స్ నిర్మాణానికి రూ.165 కోట్లు కేటాయిస్తే.. జగన్ రెడ్డి ఆ నిర్మాణాలను సైతం పూర్తి చేయకుండా ఆపేసాడు. రైతు భరోసా పథకాన్ని కాపులకు దూరం చేసి.. రైతుల్ని కూడా కులాల వారీగా విడగొట్టారు. జగన్ కాపు కార్పొరేషన్ నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదు. కాపులను ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బతీశాడు జగన్. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిన విదేశీ విద్య పథకం, నిరుద్యోగ భృతి మళ్లీ ప్రారంభిస్తాం.

### ముఖాముఖి సమావేశంలో బలిజల అభిప్రాయాలు:

ముఖాముఖి సమావేశంలో రామారావు మాట్లాడుతూ.. ఆర్థికంగానూ, రాజకీయంగానూ వెనుకబడి ఉన్నాం. నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సురేంద్ర బాబు మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత విదేశీ విద్య పథకం రద్దు చేశారు. విదేశాలు వెళ్లిన వారు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్య చదవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన



వ్యక్తంచేశారు. స్రవంతి మాట్లాడుతూ... టిడిపి కల్పించిన రిజర్వేషన్లు వైసిపి రద్దు చెయ్యడం వలన ఉద్యోగ అవకాశాలు కోల్పోయానని వాపోయారు. గోపాల్ మాట్లాడుతూ... తన 5ఎకరాల భూమిని వైసిపి నేతలు లాక్కున్నారని కన్నీళ్ల పర్యంతమయ్యారు. చిన్నమ్మ మాట్లాడుతూ... కాపు నేస్తం అని జగన్ మమ్మల్ని మోసం చేశారు. మాకు డబ్బులు రాలేదని తెలిపారు. సుబ్రమణ్యం మాట్లాడుతూ... వైసిపి పాలనలో కాపు కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం రావడం లేదని చెప్పారు. నవీన్ మాట్లాడుతూ.. నిరుద్యోగ భృతి వైసిపి ప్రభుత్వం కట్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతోందని అన్నారు. నరేష్ మాట్లాడతూ... స్వయం ఉపాధికి జగన్ ప్రభుత్వం లో ఎటువంటి సహాయం అందడం లేదన్నాడు. విజయ భాస్కర్ మాట్లాడుతూ... బలిజ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం జగన్ ఎటువంటి సహాయం అందించడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు.

# ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 107వరోజు ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. దారిపొడవునా యువనేతను చూసేందుకు రోడ్లవెంట జనం బారులు తీరారు. యువనేతను గజమాలలతో గ్రామాల్లోకి స్వాగతించారు. మహిళలు హారతులతో నీరాజనాలు పట్టగా, యువతీయువకులు జై లోకేష్, జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తించారు. మహిళలు, రైతులు, వృద్ధులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకు సాగారు. పాదయాత్రకు బయలుదేరే ముందుకు దొర్నిపాడులో బలిజ సామాజికవర్గీయులతో సమావేశమైన లోకేష్ వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్ర దొర్నిపాడు, రామచంద్రపురం, భాగ్యనగరం, చింతకుంట మీదుగా ఆళ్లగడ్డ శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. పాదయాత్ర దారిలో వివిధ గ్రామాల ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, కెసి కెనాల్ రైతులు యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. 107వరోజు లోకేష్ 14.5 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1378.1 కి.మీ. పూర్తయింది.

ఇదిలావుండగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40రోజులపాటు దుమ్మురేపిన యువగళం పాదయాత్ర... మంగళవారం జమ్మలమడుగు నియోజకవర్గం సుద్దపల్లె వద్ద కడప జిల్లాలోకి ప్రవేశించనుంది.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

నష్టాలు తట్టుకోలేక నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు

-బి.లక్ష్మీ, దొర్నిపాడు

మాకు సొంత పొలం లేకపోవడంతో 8 ఎకరాలు కౌలుకు తీసుకుని ఐదేళ్లుగా సాగు చేసుకుంటున్నాం. గత ఏడాది పత్తి సాగు చేశాం. వరుసగా నాలుగేళ్లపాటు నష్టాలు వస్తూనే ఉన్నాయి. గతేడాదికి మొత్తం అప్పు రూ.15



లక్షలు అయింది. రూ.2 వడ్డీకి తెచ్చి సాగు చేశాం. ఎకరాకు కౌలు రూ.30 వేలు చెల్లించాం. మందుల కొట్టు వాళ్లు, వడ్డీకి ఇచ్చిన వాళ్లు అప్పు కట్టాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో బాధను తట్టుకోలేక నా భర్త ఈ నెల 18వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దదిక్కును కోల్పోయాము. కౌలు రైతులకు ఈ ప్రభుత్వంలో ఎటువంటి సాయమూ లేదు. పంట నష్టపరిహారం కూడా మాకు ఇవ్వడం లేదు. చనిపోయిన నా భర్త వివరాలను అధికారులు ఇప్పటివరకు తీసుకోలేదు.

నా భర్త ఆత్మహత్యచేసుకున్నాడు...పరిహారం ఇవ్వలేదు!

-లలిత కుమారి, దొర్నిపాడు

10 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, శనగ సాగు చేశాం. పంట దిగుబడి సరిగా రాలేదు. రూ.18 లక్షలు అప్పు అయింది. పొలంలోనే నా భర్త గత నెల 25వ తేదీన సాయంత్రం పురుగుల మందు తాగి చనిపోయాడు. ఎంత సేపటికీ ఇంటికి రాకపోయే సరికి పొలంలోకి వెళ్లి చూశాం..అప్పటికే నా భర్త చనిపోయి ఉన్నాడు. అప్పు కట్టడానికి సొంత పొలం ఉన్నా అమ్ముకున్నాం. మాకు ఇప్పుడు ఏ దిక్కూ లేదు. నాకు ఇద్దరు బిడ్డలున్నారు. పెళ్లీడుకు వచ్చిన కొడుకు, కూతురు ఉన్నారు. అధికారులు మా దగ్గర వివరాలు తీసుకున్నారు..కానీ పరిహారం ఇవ్వలేదు. ఓ వైపు అప్పు ఇచ్చిన వాళ్లు ఒత్తిడి తెస్తున్నారు.

ఐదెకరాల భూమిన ఇళ్ల స్థలాలకు లాక్కున్నారు

-చల్లా గోపాల్, సిరివెళ్ల

నా కుమారుడు ఆర్మీ రిటైర్మెంట్ అయ్యాడు. 2009లో ఊరికి నాలుగు కి.మీ దూరంలో 5 ఎకరాల భూమి ఇవ్వగా, అధికారుల అనుమతితో డబ్బులు చెల్లించి ఆన్ లైన్ చేయించాం. ఐదు ఎకరాల రాళ్లు, రప్పలున్న భూమిని సరి చేసుకోవడానికి 7 ఏళ్లు పట్టింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఇళ్ల స్థలాల పేరుతో సమాచారం లేకుండా మా భూమి లాక్కున్నారు. ఆన్ లైన్ లో మా పేరుతో ఉన్న ఆధారాలు చూపించినా అవి చెల్లవని చెప్తున్నారు. అవి చెల్లనప్పుడు మాకు ఎందుకు ఆన్ లైన్ చేశారని అడిగితే..మీరు మరో చోట భూమి చూపిస్తామని చెప్పారు. కానీ ఏడాదిన్నరగా మాకు భూమి చూ రెండేళు

‌ ‌గా అమ్మఒడి ఎగ్గొట్టారు

-ఎస్.గాయత్రి, ఆళ్లగడ్డ.

మా చిన్న కొడుక్కి అమ్మఒడి రెండేళ్లపాటు ఇచ్చారు. మూడో ఏడాది ఇవ్వలేదు. వాలంటీర్ ను అడిగితే ఆధార్ అప్ డేట్ అవ్వలేదు అన్నాడు. నంద్యాల వెళ్లి ఆధార్ అప్ డేట్ చేయించి, అధికారులు ఇచ్చిన రసీదు కూడా సచివాలయంలో ఇచ్చా. అయినా డబ్బులు జమ అవ్వలేదు. మళ్లీ వెళ్లి అడిగితే స్పందించలేదు. కనీసం ఈ యేడాది అయినా వస్తుందో లేదో తెలీదు. మా గ్రామంలో అందరిదీ ఇదే పరిస్థితి..ఒక యేడాది వస్తే మరో యేడాది రాదు. టెక్నికల్ ప్రాబ్లమ్ అంటారు. అది మళ్లీ వైసీపీ వాళ్లకు ఉండదు. మా దగ్గరకు వచ్చే సరికే ప్రాబ్లమ్స్ వస్తున్నాయా.?

11లో



# ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

(1 వ పేజీ తరువాయి)

**యువనేత లోకేష్ ను కలిసిన ఆళ్లగడ్డ రైతులు**



ఆళ్లగడ్డ నియోజకవర్గ రైతులు దొర్నిపాడులో యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా నియోజకవర్గంలో నకిలీ పత్తివిత్తనాలు అమ్మకం అత్యధికంగా ఉంది. అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్నా పంట దిగుబడి సరిగా రావడం లేదు. అప్పులు తీర్చలేని దుస్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తనాల కంపెనీలు, డిస్ట్రిబ్యూషన్ వాళ్లే రైతుల మరణాలకు కారణం. వైసీపీ ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలమైంది. ఫెర్టిలైజర్స్



ఫెస్టిసైడ్స్ ధరలు కూడా అత్యధికంగా పెంచారు. టీడీపీ పాలనలో డీఏపీ ధర రూ.900 ఉంటే నేడు రూ.1,400లకు పెరిగింది. కేజీ పత్తివిత్తనాలు కంపెనీలు రైతునుండి రూ.450కు కొనుగోలు చేసి, తిరిగి రైతులకు రూ.1,400లకు అమ్ముతున్నాయి. మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2,500 మద్దతు ధర ఇవ్వాలి. వరి, మిర్చి, శనగ, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించాలి. విపత్తుల సమయంలో పంట నష్టపరిహారం అందించాలి. రైతులకు సబ్సిడీ పథకాలు కొనసాగించాలి.



**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విత్తనాల మాఫియాకు కొమ్ముకాస్తున్నాడు. జగన్ రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానానికి వెళ్లింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరలు అమాంతం పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నకిలీ విత్తనాల మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. అన్నిపంటలకు మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటాం. గతంలో రైతులకు అందించిన సంక్షేమ పథకాలు, రైతు రథాలు, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, సబ్సిడీ పథకాలు పునరుద్ధరిస్తాం.

**యువనేత లోకేష్ ను కలిసిన రామచంద్రపురం గ్రామస్తులు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం రామచంద్రపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి 3కి.మీ. దూరంలో 12ఎకరాల్లో తాగునీటి కుంట ఉంది. గత ప్రభుత్వ హయాంలో నీరు-చెట్టు పథకం కింద నీటికుంటను ఏర్పాటు చేసుకున్నాము. గ్రామంలో బోర్ల నుంచి వచ్చేనీరు ఉప్పునీరుగా మారడంతో మాకు తాగునీటి సమస్య ఉంది. గ్రామంలో నీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసి,



నీటికుంట నుంచి పైప్ లైన్ ద్వారా నీరందరిస్తే మా సమస్య తీరుతుంది.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**



రాయలసీమ బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీమప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వకపోవడం దురదృష్టకరం. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కేంద్రం అమలుచేసే జల్ జీవన్ మిషన్ అమలులో కూడా రాష్ట్రం విఫలమైంది. ఈ పథకం అమలులో దేశంలో 17వ స్థానానికి దిగజారిపోయింది. టిడిపి అధికారంలోకి రాగానే వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేసి, రాయలసీమలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. రామచంద్రపురానికి నీటకుంటనుంచి వాటర్ పైప్ లైన్, నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసి తాగునీరు అందిస్తాం.

**యువనేతను కలిసిన రామచంద్రపురం కెసి కెనాల్ రైతులు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం రామచంద్రపురం కెసి కెనాల్ రైతులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాం. సాగునీటి అవసరాలకు కర్నూలు-కడప కెనాల్ నుంచి నీరు వినియోగిస్తున్నాం. మా గ్రామం కాల్వ చివరిలో ఉండటంతో సరిగా నీరందక పంటలు ఎండిపోతున్నాయి. మాకు సమీపాన ఉన్న కుందూ నది నుంచి పలివాహక గ్రామం కలుగొట్ల గ్రామం వద్ద కెసి కెనాల్ కు అనుసంధానం చేసినట్లయితే 30గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యను పరిష్కరించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్ అధికారంలోకి వచ్చాక కొద్దిపాటి నిధులతో పూర్తయ్యే పనులను సైతం పెండింగ్ పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కుందూనది చెంతనే ఉన్నా రైతులు సాగునీటికి ఇబ్బందిపడటం దురదృష్టకరం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కుందూనది నీటిని కెసి కెనాల్ కు అనుసంధానిస్తూ సాగునీటి సమస్య పరిష్కరిస్తాం.

**యువనేతను కలిసిన భాగ్యనగరం గ్రామ ప్రజలు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం భాగ్యనగరం గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం ఏర్పడి 60సంవత్సరాలైంది. ముస్లింలు, దూదేకులకు నేటికీ శ్మశానవాటిక లేదు. 5కిలోమీటర్ల దూరంలో ఉన్న పక్క గ్రామం పేరాయిపల్లెలోని శ్మశానానికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోంది. మా గ్రామంలో మంచినీటి సమస్య అత్యధికంగా ఉంది. బోర్లు వేస్తే ఉప్పు నీరు వస్తోంది. చిన్న నీటి కుంట ద్వారా అవసరాలు తీర్చుకుంటున్నాం. గతంలో మాకు చింతకుంట నుండి పైపులైన్లు వేశారు. కానీ విద్యుత్ సౌకర్యం లేక నీరు అందడంలేదు. పాత వాటర్ ట్యాంకు స్థానంలో సామర్థ్యం పెంచి కొత్తది ఏర్పాటుచేయాలి. మా గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గ్రామపంచాయితీలకు చెందిన 8,660 కోట్ల రూపాయల నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించడంతో గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. టిడిపి అధికారంలోకి వచ్చాక భాగ్యనగరంలో ముస్లిం శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తాం. వాటర్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచి ఇంటింటికీ తాగునీటి కుళాయి అందించే ఏర్పాటుచేస్తాం. భాగ్యనగరాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తాం.

**యువనేత లోకేష్ ను కలిసిన ఉపాధి కూలీలు**

ఆళ్లగడ్డ నియోజకవర్గం పెద్దచింతకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం గతంలో పంచాయతీలో ఉండేది, ఉపాధిహామీ పనులు ఉండేవి. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కావడంతో మా గ్రామానికి ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. దేవరాయపురం దళితులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి.దేవ రాయపురం వార్డులో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్ జమానాలో ఉపాధి హామీ పథకాన్ని సైతం వైసిపినేతలు ఆదాయవనరుగా మార్చుకున్నారు. గత నాలుగేళ్లలో దేశం మొత్తమ్మీద ఎపిలోనే అత్యధిక రూ.261 కోట్ల రూపాయల నరేగా నిధులు దుర్వినియోగమయ్యాయి. విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్రానికి లేఖరాస్తాం. జగన్ ప్రభుత్వం వచ్చాక కేవలం పన్నుల కోసమే శివారు గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. విలీనం చేసిన గ్రామాల్లో సౌకర్యాలను మాత్రం గాలికొదిలేశారు. దేవ రాయపురంలో దళితులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. గ్రామంలో డ్రైనేజి, ఇతర మౌలిక సదుపాయలు అభివృద్ధి చేస్తాం.



 

# ద్వేషించొద్దు.. దేహీ అనొద్దు



(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగిస్తే, జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఫెడరేషన్లు ఏర్పాటు చేశాం. కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. వాటికి బడ్జెట్ ఇచ్చాం. రుణాలిచ్చి స్వయం ఉపాధి కల్పించాం. ఈ విషయంలో జగన్ రెడ్డి ఆరోపణలు చేయడం తప్ప.. చర్చకు రమ్మంటే మాత్రం రావడం లేదు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 56 కార్పొరేషన్లు పెట్టారు. సంతోషం. ఆ కార్పొరేషన్ల ద్వారా ఎంత ఖర్చు చేశారో కూడా చెబితే ఇంకా సంతోషంగా ఉండేది. టీడీపీ హయాంలో కార్పొరేషన్లకు ఇచ్చిన నిధుల్లో బ్యాంకుల వద్ద ఉన్న సొమ్మును కూడా లాక్కుని, కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలను చేశాడు. ఆదరణతో పరికరాలిస్తే, జగన్ రెడ్డి వాటిని పంచకుండా తుప్పు పట్టిస్తున్నాడు. రాష్ట్రంలో బీసీల్లోని అన్ని కులాల నుండి నాయకత్వాన్ని పెంచే లక్ష్యంతో చంద్రబాబు గారు సాధికార సమితుల్ని ఏర్పాటు చేశారు. బీసీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సాధికార సమితులు పని చేయాలి. 55 శాతం జనాభా ఉన్న బీసీలు బలహీనులు ఎలా అవుతారో ఆలోచించుకోవాలి.

బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. చదువుతోనే బీసీలు అభివృద్ధి చెందుతారని గుర్తించిన చంద్రబాబు.. నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ కట్టించారు. మత్స్యకారుల్ని చదివించేందుకు ప్రత్యేకంగా స్కూల్స్ కట్టించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తో కార్పొరేట్ విద్య అందించారు. స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య ఇలా చెప్పుకుంటూ పోతే బీసీలను విద్యావంతుల్ని చేయడానికి చంద్రన్న తాపత్రయపడ్డారు. కానీ నేడు జగన్ రెడ్డి చదువులు దూరం చేసి ఉద్ధరించాననంటూ ప్రచారం చేసుకుంటున్నాడు. టీడీపీ హయాంలో చేపట్టిన రెసిడెన్షియల్ స్కూల్స్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు పూర్తి చేయకుండా పాడుబెడుతున్నాడు. ఆదరణ పథకాన్ని రద్దు చేశారు. చివరికి కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఇచ్చే సబ్సిడీలకు కూడా మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకుండా బీసీలను దగా చేస్తున్నాడు. మెగా డీఎస్సీ అన్నాడు నాలుగేళ్లలో ఉన్న టీచర్ పోస్టులు పీకేస్తున్నాడు. 2.30 లక్షల ఉద్యోగాల హామీకి తూట్లు పొడిచి 60 వేల మంది బీసీ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాడు. ఇలాంటి వ్యక్తి మళ్లీ నాదే అధికారం అంటూ బీసీలను రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేసేందుకు సిద్ధపడడం సిగ్గుచేటు.

పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ.. బీసీలు ఐక్యంగా ఉన్నపుడే ఏదైనా సాధించగలమనేది మనం గుర్తించాలి. దశాబ్దాలుగా కుల గణన చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ మనం సాధించుకోలేకపోతున్నాం. కుల గణన జరిగితే జనాభా దమాషా ప్రకారం నిధులివ్వాలి. చట్ట సభలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. అందుకే కుల గణన జరపాలని తెలుగుదేశం 2014లోనే తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అప్పుడెప్పుడో ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో కల్పించిన రిజర్వేషన్ల కారణంగానే నేడు పంచాయతీల నుండి పార్లమెంటు వరకు నాయకత్వం ఏర్పడింది. అలా బీసీ నాయకత్వ పెరగకుండా చేసేందుకే జగన్ రెడ్డి రిజర్వేషన్లు కుదించాడు. బీసీలు కలిసి ఉంటే తన ఆటలు సాగవని విడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. బీసీలు దేహీ అని తన ముందు దేబురించేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. బీసీలు ఎవరినీ ద్వేషించరు.. ఎవర్నీ దేహీ అని అడుక్కోరని జగన్ రెడ్డి తెలుసుకోవాలి. మనకు రావాల్సినవి, కావాల్సినవి డిమాండ్ చేసి సాధించుకుందామన్నారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత నాగుల్ మీరా మాట్లాడుతూ.. మన జనాభా ఎంత ఉంది? మనకి ఇచ్చే నిధులెంత? మన సమస్యలు ఏమిటి? అనేవి గుర్తించి, వాటి పరిష్కారం దిశగా అడుగులు వేసినపుడే బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ముందుకు వెళతారు. మన నిధులు సాధించుకుందాం. జీవితాలు బాగు చేసుకుందాం. కుల వృత్తుల్ని నమ్ముకున్న వారు అలాగే ఉండిపోయారు. ఆస్తుల్ని నమ్ముకున్న వారే ప్రస్తుతం మెరుగైన స్థానాల్లో ఉన్నారు. మనం కూడా వారిలా మెరుగైన స్థానానికి ఎదిగేలా పాటు పడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీలు ఇంకా వెనుకబడి ఉండడానికి మనలో ఐక్యత లేమి ప్రధాన కారణం. అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్తే కొండనైనా పిండి చేయగల సత్తా మనకి ఉంది. కానీ దశాబ్దాలుగా ఇంకా వెనుకబడి ఉన్నాం. వెనుకబాటుకు గురవుతూనే ఉన్నాం. దీనికి శాశ్వత పరిష్కారం వెతుక్కునే దిశగా రాష్ట్రంలోని బీసీలందరినీ ఏకతాటిపైకి తెచ్చేలా పనిచేయాల్సిన ఆవశ్యకత ఉంది అని పేర్కొన్నారు.టీడీపీజాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బీసీలను అణచివేయడం, వారిపై తప్పుడు కేసులు పెట్టడమే లక్ష్యంగా జగన్ రెడ్డి నాలుగేళ్లుగా పాలన సాగిస్తున్నారు. అభివృద్ధి లేదు. సంక్షేమం లేదు. సామాజిక అభివృద్ధి అంటూ బూటకపు ప్రచారంతో కాలం నెడుతూ.. బీసీల జీవితాలతో ఆడుకుంటున్నాడన్నారు. ఈ మేరకు సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి 10 తీర్మానాలను ప్రవేశపెట్టగా.. సభ్యులు ఆమోదించారు.

**తీర్మానాలు**

1. సమగ్ర జనగణన జరగాలి. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. జనాభా దమాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి.
2. గత నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలి.
3. బీసీ కార్పొరేషన్లకు దమాషా ప్రకారం నిధులు కేటాయించి, స్వయం ఉపాధి కల్పించాలి.
4. స్థానిక సంస్థల్లో కుదించిన రిజర్వేషన్లను పునరుద్ధరించి 34% రిజర్వేషన్ కల్పించాలి.
5. ఆదరణ సహా రద్దు చేసిన 30 బీసీ పథకాలను పునరుద్ధరించాలి.
6. విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలను పునరుద్ధరించాలి.
7. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలా బీసీలపై దాడుల నియంత్రణకు అట్రాసిటీ చట్టం కావాలి.
8. చట్టసభల్లో ప్రాధాన్యం లభించని బీసీ కులాలన్నింటికీ రాజకీయ ప్రధాన్యం కల్పించాలి.
9. కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ లాంటి పథకాలతో యాంత్రిక పరికరాలను సబ్సిడీతో అందించాలి. వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలి.
10. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తొలిప్రాధాన్యం ఇవ్వాలి.

కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నర్సరావుపేట ఇంఛార్జి చదలవాడ అరవింద్ బాబు హాజరై తమ సంఘీభావం తెలియజేశారు. బీసీల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, వారికి ఎల్లవేళలా అండగా ఉండేది కూడా తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు.

కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాశ్, సింహాద్రి కనకాచారి, జనసేన నాయకుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నుండి లింగంశెట్టి ఈశ్వరరావు, బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు దొంతా సురేష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలా వెంకటేశ్వర్లు, బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పావులూరి హనుమంతరావు, యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రాకుల తులసీరాం, గౌడసంఘం గుంటూరు అధ్యక్షులు పీటా సుబ్బరామయ్య, పద్మశాలి గుంటూరు అధ్యక్షులు సూరేపల్లి ఈశ్వరరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు, భట్రాజు యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసుల శ్రీ ధర్మరాజు, ఏపీ విశ్వబ్రాహ్మణ సమాచార సమితి వ్యవస్థాపకులు దేవు చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లిబోయిన రాజు, రజక హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కంభంపాటి రాము, మేదరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నందికల్లు విఠల్, కృష్ణబలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోలా అశోక్ కుమార్, బోయ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు ముప్పన వెంకటేశ్వర్లు, దూదేకుల సంఘం గుంటూరు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి, నగరాలు ఐక్యవేదిక అధ్యక్షులు బోయిన శేఖర్ బాబు సహా పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.



# కలిసి నడుద్దాం.. సమస్యలపై కదం తొక్కుదాం

**తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర**



రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై చేస్తున్న అరాచకాలు అకృత్యాలు మితిమీరిపోతున్నాయి. బీసీలను ఎంత సేపు ఓటర్లుగా చూడడమే తప్ప వారిని సాధికారిత దిశగా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్న కనీస ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పనిముట్లు, సబ్సిడీలు ఇచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చర్యలు తీసు కుంటే, జగన్ రెడ్డి బటన్ నొక్కుతున్నా అంటూ చిల్లర విదిల్చి ఓట్లు వేయాలంటూ బెదిరింపులకు దిగుతున్నాడు. ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని గద్దె దించినపుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని గుర్తించాలని ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రజక, రెడ్డిక, కుర్ని/కరికాల, తొగట/తొగటి సాధికార సమితి కన్వీనర్లు, సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఫెడరేషన్లు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి రుణాలు అందించి, వారిని ఆర్థికంగా వృద్ధి బాటలో నడిపించేందుకు చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటే, జగన్ రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశానని చెప్పడం తప్ప ఏం ఉద్ధరించారు? ఏ కార్పొరేషన్ ద్వారా కూడా పైసా ప్రయోజనం కల్పించింది లేదు. కూర్చోడానికి కుర్చీలు కూడా లేని దుస్థితి కార్పొరేషన్లకు పట్టించారు. రజకులకు దోబీ ఘాట్స్ నిర్మించి విద్యుత్ కనెక్షన్లు ఇస్తే.. నేడు దోబీ ఘాట్స్ కూల్చేస్తూ, విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తూ రజకుల్ని జగన్ రెడ్డి వేధిస్తున్నాడు. సమస్యలు చెప్పుకుందన్న కక్షతో మునిరాజమ్మ అనే రజక మహిళ షాపు కూలగొట్టి, అతని భర్తకు ఉన్న చిరుద్యోగాన్ని కూడా తొలగించడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం. బీసీలంతా ఏకమైతే.. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడు ఏమీ చేయలేడు. మనం చైతన్యవంతమైతే వారి ఆటలు సాగవని తెలిసే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడు. బీసీలు బలం చూపించాల్సిన సమయం వచ్చింది. బీసీలంటే బలహీనులు కాదు.. అత్యంత బలమైన వర్గీయులని గుర్తించేలా చేద్దాం. జగన్ రెడ్డి బీసీలకు చేసిన అరాచకాలపై తాడోపేడో తేల్చుకుందాం. కులాల వారీగా జనాభా, ఓట్ల లెక్కలు తీసుకుని, ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుందాం. అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెప్పాలి. బీసీల కోసం జిల్లాల వారీగా మేనిఫెస్టో రూపొందించి తు.చ తప్పకుండా అమలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్, రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఎన్నో పథకాలు చంద్రబాబు చేపట్టి బీసీలు చదువుకోవాలని ప్రోత్సహించారు. చదువుతోనే ఉన్నత ఉద్యోగాలు, ఉన్నతమైన జీవితం దక్కుతాయని భావించారు. కానీ జగన్ రెడ్డి అన్నీ రద్దు చేసి బీసీలు వెనకే ఉండాలి, జగన్ రెడ్డికి జై కొట్టాలి అనేలా వ్యవహరిస్తూ అణగదొక్కుతున్నాడు అన్నారు. ఈ మేరకు శ్రీకాళహస్తిలో వైసీపీ నేతల షాపు కూల్చేయడంతో ఆవేదన చెందిన రజక మహిళ మునిరాజమ్మకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించారు.

**టీడీపీ మానవ వనరుల విభాగం అధ్యక్షులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ..** 142 కులాలుగా బీసీలు విడిపోవడంతో నిధులు, పదవుల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. చంద్రబాబు నాయుడు తన అనుభవంతో బీసీలందరినీ ఏకం చేయాలని భావించి బీసీ సాధికార సమితులకు రూపకల్పన చేశారు. నాయకత్వాన్ని పెంచడం, బీసీల్లో రాజకీయ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే.. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ. జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ నిధులు సాధించుకోవడంలో వెనుకబడ్డాం. టీడీపీ భూములిచ్చింది. సబ్ ప్లాన్ తో నిధులిచ్చింది. కానీ ఇప్పుడు నిధులు లేవు, భూములు లాక్కుంటున్నారు. బీసీలు ఏకమైతే జగన్ రెడ్డికి చుక్కలు కనిపిస్తాయని తెలిసే కులాల వారీగా విడగొట్టి నకిలీ కార్పొరేషన్లు పెట్టాడు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, నిధులు మళ్లించడం బీసీ ద్రోహం కాదా అన్నారు.

**తెలుగుదేశం పార్టీ నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..** నాలుగేళ్లుగా సంక్షేమం పేరుతో దగా చేస్తున్నారు. సగానికి పైగా జనాభా ఉన్నప్పటికీ బీసీలకు బడ్జెట్ కేటాయింపులు, అందిస్తున్న సంక్షేమంలో చేస్తున్న మోసాన్ని తెలుసుకున్నపుడే బీసీల బలం జగన్ రెడ్డికి తెలిసొస్తుంది. ఒకే అబద్ధాన్ని పదేపదే చెబుతూ.. బీసీలను ఇంకా నయవంచనకు గురి చేస్తున్నారు. రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. 8వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు లాక్కున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కుదించాడు. విద్యా పథకాలు దూరం చేసి చదువుకోకుండా చేస్తున్నాడు. 28 బీసీ పథకాలు రద్దు చేశాడు. అయినా బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు. బీసీలు అంతా జగన్ రెడ్డి చేస్తున్న దగాపై అవగాహన చెందితే జగన్ రెడ్డికి శ్రీకృష్ణ జన్మస్థానమే దిక్కని తెలిసే బీసీలను విడగొట్టి రాజకీయం చేస్తున్నాడు. మనం అవగాహన చెందడమే కాకుండా, మనతోటి వారికి కూడా జగన్ రెడ్డి దగా గురించి వివరించాలని పిలుపునిచ్చారు.

**శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ..** రాష్ట్రంలో బీసీలకు చంద్రబాబు నాయుడు చేసినంత మేలు.. జగన్ రెడ్డి చేసిన ద్రోహం ఎవరూ చేయలేదు. బీసీల్లో అధిక శాతం మంది చేతి వృత్తులపై ఆధారపడినందున వారిని ఆర్థికంగా పురోభివృద్ధి చెందేలా చర్యలు తీసుకున్నారు. కానీ నేడు ఎంత మందికి జగన్ రెడ్డి మేలు చేశాడో సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి నాలుగేళ్లుగా కార్పొరేషన్లు, ఫెడరేషన్లు అన్నింటినీ నాశనం చేసి ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాడు. ఇలాంటి వ్యక్తిని మనమంతా ఏకమై ఎదుర్కోవాలి. అరాచకాలను ఎదురించాలి. అప్పుడే బీసీలు సామాజికంగా అభివృద్ధి చెందుతారు అని పేర్కొన్నారు.

**ఓటర్ జాబితా పరిశీలకులు కోనేరు సురేష్ మాట్లాడుతూ..** మనం ఎన్ని రకాలుగా పోరాటం చేసినా ఓటర్ జాబితాను పరిశీలించుకోకుంటే తీవ్రంగా నష్టపోతాం. గత ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాల విషయంలో జాగ్రత్త తీసుకోకపోవడంతోనే అధికారాన్ని కోల్పోయాం. వచ్చే ఎన్నికల్లో గత పరిస్థితులు మళ్లీ ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. 2014 ఎన్నికల్లో మనకు అనుకూలంగా ఉన్న మండలాలు, గ్రామాల్లో 2019 ఎన్నికల్లో ఓట్లు పడకపోవడానికి మనం ఓటర్ వెరిఫికేషన్ చేసుకోకపోవడమే ప్రధాన కారణం అన్నారు. ఈ ఎన్నికల్లో అలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటే గెలుపు మనదేనని తెలిపారు.

**తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ..** ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం నడుస్తోంది. మనం చేసే కార్యక్రమాలను నలుగురికి చేరవేయకుంటే మనం చేసినట్లు ఎలా తెలుస్తుంది. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు ప్రజలకు వివరించడానికి, తెలుగుదేశం చేసిన అభివృద్ధిపై స్పష్టత ఇవ్వడానికి సోషల్ మీడియా అతిపెద్ద ఆయుధం అన్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పర్చూరు అశోక్ బాబు, రజక కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రాజమండ్రి నారాయణ, కోఆర్డినేటర్లు కాకినాడ రామారావు, ఆనందబాబు, రజక సాధికార సమితి కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ, కళింగ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర, కళింగ వైశ్య సాధికార సమితి బోయిన గోవింద రాజులు, పొందర సాధికార సమితి కన్వీనర్ దామోధర్ నరసింహులు, రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, కుర్ని/కరికాల సాధికార సమితి కన్వీనర్ తారనాథ్, తొగట/తొగటి సాధికార సమితి కన్వీనర్ పల్లా లక్ష్మీ కుమార్, సాధికార సమితి సభ్యులు సహా పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నెదర్లాండ్స్‌లో వైభవంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు










నెదర్లాండ్స్‌లోని ది హేగ్ నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మే 21న జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ నగరాల నుండి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు ముందుగా కేక్ కట్ చేసి పరస్పరం శుభా కాంక్షలు తెలియ చేసుకొని ఘనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు మురళీ మోహన్, ప్రముఖ నిర్మాత అశ్వినిదత్ మరియు ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ ఆన్లైన్ లో పాల్గొని ఎన్టీఆర్‌తో తమ జ్ఞాపకాలు పంచుకుని ప్రత్యక్షంగా పాల్గొన్న అందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాన్ని నెదర్లాండ్స్ దేశంలోని ఎన్టీఆర్ అభిమాన సంఘం కార్యవర్గం సభ్యులు అయిన రామకృష్ణ ప్రసాద్, వివేక్ కరియావుల, వెంకట్ కోకా, తేజా గోయాల్లా, శ్యామ్ పంపానా, మధుకర్ రెడ్డి, సంపత్, ప్రసాద్, అమర్, నవీన్ తో పాటు బెల్జియం నుండి వచ్చిన ఇతర అభిమానులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

ఎన్టీఆర్ శతజయంతి సంవత్సర మహోత్సవ వేడుకల సందర్భంగా అట్లాంటా వేదికగా జరిగిన అన్నగారి శతజయంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు "శ్రీమతి నందమూరి సుహాసిని"



# ఐర్లాండ్‌లో అట్టహాసంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు







యూరప్ ఖండంలోని ఐర్లాండ్ దేశంలో నివసిస్తున్న తెలుగు వారి ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తి పతాకం శతజయంతి సందర్భంగా ఐర్లాండ్ రాజధాని డబ్లిన్ నగరంలోని సుప్రసిద్ధ ఫీనిక్స్ పార్క్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడా జరగని రీతిలో వినూత్నంగా ప్రకృతి అందాల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించడం విశేషం. తెలుగువారు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించి, ఎన్టీఆర్ తెలుగు జాతి అందించిన విశిష్ట సేవలు, మధుర స్మృతులు జ్ఞప్తి చేసుకొని తెలుగు సాంప్రదాయ రుచులు ఆస్వాదించి ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని ముక్తకంఠంతో కాంక్షించి..ఐర్లాండ్ భారత రాయబారికి ఆ వినతి పత్రాన్ని అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పులివెందుల రౌడీలకు అడ్డుకట్ట వేయాలి

- సీబీఐతో అవినాష్ రెడ్డి దోబుచులాట
- ఈ విషయంలో గవర్నర్ స్పందించాలి
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తు చేయడం సీఎం జగన్ కు ఏమాత్రం ఇష్టం లేదనీ. కేసు దర్యాప్తు జరగ కూడదునీ. అసలు ముద్దాయిలు బయటకు రాకూడదని జగన్ ఆకాంక్షిస్తున్నారనీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హత్య కేసు సీబీఐతో దర్యాప్తు చేయించాలని హత్య జరిగిన రోజున. హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్. సీఎం అయిన తర్వాత పిటిషన్ వెనక్కి తీసుకోవడంలో అంతర్యమేమిటి? వైఎస్ సునీత పట్టుదలతో సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశించి నప్పటికీ. సీబీఐ దర్యాప్తుకు జగన్ అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారు. జగన్ అండ దండలతోనే సీబీఐ అధికారులను బెదిరించే స్థాయికి రాష్ట్ర పోలీసులు వెళ్లారు. సీఎం లక్ష్యం నెరవేర్చడం కోసం రాష్ట్ర పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరం. విచారణ అధికారి రాంసింగ్పై కేసు పెట్టడం ఇందుకు నిదర్శనం. ఇవాళ అవినాష్ను అరెస్ట్ చేసేందుకు సీబీఐ ముందుకొస్తే. కర్నూలులో జరుగుతున్న నాటకీయ పరిణామాలు. దోబుచులాట సీఎం జగన్నాటకమే. పులివెందుల రౌడీలను కట్టడి చేయలేమని, శాంతి భద్రతల సమస్య వస్తుందని కర్నూలు ఎస్పీ చెప్పడం ఆయన సర్వీస్కు బ్లాక్ మార్క్ గా మిగిలిపోతుంది. ఇది ఐపీఎస్ వ్యవస్థకే సిగ్గుచేటు. సీఎంవో నుంచి ఫోన్ కాల్స్ రాకపోతే ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారు. సజ్జల. సీఎంవో నుంచి ఇప్పటివరకు ఎన్ని ఫోన్లు వచ్చాయో ఎస్పీ బయటపెట్టాలి. ఒక ముద్దాయిని అరెస్ట్ చేసేందుకు రాష్ట్ర పోలీసులు మల్లాగుల్లాలు పడుతున్నా రంటే రాష్ట్రంలో డీజీపీ. సీఎం ఉన్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఆస్పత్రిని చుట్టుముట్టేందుకు



పులివెందుల రౌడీలకు ఎస్పీ. పోలీసులు ఎలా అనుమతిచ్చారు?.. ఇది స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజానికి నిదర్శనం. సీఎంవో డైరెక్షన్ ప్రకారమే ఎస్పీ అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా వ్యవహరిస్తున్నారు.. దేశ చరిత్రలో సీబీఐకి ఎప్పుడూ ఇటువంటి ఆటకం కలగలేదు. అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా ఉండడంలో ప్రభుత్వం మొదటిముద్దాయి. ఏ1. ఏ2 డీజీపీ. ఏ3 కర్నూలు ఎస్పీగా వ్యవహరించారు.. వీరిపై మొదట కేసు నమోదు చేయాలి. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఛాలంజ్ చేస్తున్న పరిస్థితులను గవర్నర్నుద కలిసి వివరిస్తాం. ఆరోగ్యం సరిగా లేని అచ్చెన్నాయుడు. కొల్లు రవీంద్ర. టీడీపీ నేతలను అరెస్ట్ చేయడంలో ఉన్న శ్రద్ధ.. హత్య కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసేందుకు వస్తున్న సీబీఐని ఎందుకు అడ్డుకుంటున్నారు? ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని. రాష్ట్ర పోలీస్ వ్యవస్థపై విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. సీబీఐ ఔసిత్యాన్ని కొల్పోకూడదని సెంట్రల్ గవర్నమెంట్ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ చేయాలి. నిందితులు తప్పించుకొకుండా చర్యలు తీసుకోవాలి. సీబీఐని ప్రతి రాష్ట్రంలో ఎదురు తిరుగుతారని రేపు హైదరాబాద్ ఏమైనా చేయగలరా. రేపు కర్నాటక ఏమైనా చేయగలరాలరా సిద్ధ రామయ్యకూడా అడ్డుపడతారని మీరు ఏదో అనుకుంటున్నారు. అవినాష్ రెడ్డి అరెస్టు అడ్డుకుంటున్న తీరు కూడా మీకు మేడకు చుట్టుకుంటుదని కూడా సీఎంకి తేలియజేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పై గవర్నర్ వెంటనే స్పందించి చర్యలు చెపట్టాలి కేంద్ర సైతం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్టవేయాలి.

# కేతు విశ్వనాథరెడ్డి మృతి పట్ల చంద్రబాబు విచారం

ప్రముఖ సాహితీ వేత్త, విద్యావేత్త, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి మృతి పట్ల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రజల జీవితాలను, వారి సమస్యలను ముఖ్యంగా రాయలసీమ సామాజిక అంశాలను. బాధలను తన రచనల్లో ఆయన కళ్ళకు కట్టినట్టు వర్ణించారని అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. విశ్వనాధ రెడ్డి మృతి తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని ఆయన అన్నారు.

# శరత్‌బాబు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు

చంద్రబాబు. అచ్చెన్నాయుడు విచారం

ప్రముఖ తెలుగు సినీ నటుడు శరత్ బాబు మృతి బాధాకరం, విభిన్న పాత్రల్లో నటించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న శరత్ బాబు మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన శరత్ బాబు స్వయంకృషితో ఎదిగారు. తెలుగు. తమిళ. మళయాళ. హిందీలో సుమారు 300కి పైగా సినిమాల్లో నటించారు. శరత్ బాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజాస్వామ్య ప్రక్రియకు భిన్నంగా పాలన చేస్తున్న అరాచక చక్రవర్తి జగన్ : కూన రవికుమార్



ప్రజాస్వామ్యప్రక్రియకు భిన్నంగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న అరాచకచక్రవర్తి, ఆర్థిక ఉగ్రవాది. అవినీతిపరుడు అయిన జగన్మోహన్ రెడ్డి పనేమీలేదన్నట్టు గతపాలకులు చేసిన శంఖు స్థాపనలు. ప్రారంభోత్సవాలే మళ్లీచేస్తూ, చెల్లికిపెళ్లి జరగాలి మళ్లీమళ్లీ అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీశాసనసభ్యులు కూన రవికుమార్ ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "నేడు శంఖుస్థాపనచేసిన బందర్ పోర్టుసహా, భావనపాడు పోర్టు, కడప ఉక్కుఫ్యాక్టరీ. భోగాపురం విమానాశ్రయంలాంటి వాటికి మరలా శంఖుస్థాపనలు చేయడం ఆయనకే చెల్లిం ది. గతంలో చంద్రబాబు వాటన్నింటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తి చేశారు. అలానే పాలనాపరమైన అనుమతులుకూడా క్లియర్ చేసిపెట్టి. చాలావాటినిర్మా ణాన్ని ప్రారంభించడం జరిగింది. గతంలో చంద్రబాబు ఎన్నికలకోసం వాటిని ఆఖరినిమిషంలో ప్రారంభిస్తున్నాడని నోటికొచ్చినట్టు మాట్లాడిన జగన్. మరి నేడు తానుచేస్తున్న పనేంటి? తన ప్రభుత్వాన్నితానే రద్దుచేసుకునే పరిస్థితిలో ఉన్న జగన్ రెడ్డి. ఆఖరినిమిషంలో హడా విడి ప్రారంభోత్సవాలు. శంఖుస్థాపనలు ఎందకు చేస్తున్నాడు? జగన్ ఇప్పుడు వేస్తున్న శంఖుస్థాపన రాళ్లు, నిర్మాణానికి పునాది రాళ్లా..లేక తనప్రభుత్వానికి వేస్తున్నసమాధిరాళ్లా అని ప్రశ్నించారు. అమరావతిని ఎడారని. శ్మశానమని. గ్రాఫిక్స్ అని ఎద్దేవాచేసిన జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం. ఆప్రాంతంలో పేదలకు ఇళ్లపట్టాలుఇవ్వడం వారిని వంచించడమే. గ్రాఫిక్స్ మధ్యలో తానుఎలా నివాసముంటున్నాడో, అక్కడే పేదలకు ఇళ్లస్థలాలుఎలా ఇస్తున్నాడో జగన్ సమాధానం చెప్పాలన్నారు.

# అవినాష్‌రెడ్డిని పోలీసులే కాపాడుతున్నారు : బొండా ఉమ



అవినాష్ రెడ్డి అరెస్టు కు ఎస్పీ సహకరించటం లేదని.ఎస్పీ తాడేపల్లి ఆదేశాలు పాటిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. పులివెందుల కిరాయి మూకల అధీనంలో కర్నూలు హాస్పటల్ ఉందంటే ఏపీ పోలీసులు ఏమి చేస్తున్నారనీ ప్రశ్నించారు. వివేకా హంతకుడినీ పోలీసులు కాపాడుతున్నారంటే ఏపీ పోలీసుల కి ఇంత కన్నా అవమానం లేదని అన్నారు.డీజీపీ, డీఐజి కలుగ చేసుకొని అవినాష్ రెడ్డి నీ సిబిఐ కి అప్పచెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తల్లి అనారోగ్యం నిజమే అయితే అవినాష్ తల్లినీ హైదరాబాద్ అపోలో లాంటి హాస్పటల్ కీ తీసుకు వెళతారే తప్ప కర్నూల్ లో చేర్చరు కదా అని ప్రశ్నించారు.

# రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

టీడీపీ రాష్ట్రఅధికారప్రతినిధి సయ్యద్ రఫీ

జగన్ రెడ్డి అవినీతి లూటీ కారణంగా రూ.57,188కోట్ల విద్యుత్ ఛార్జీల భారం రాష్ట్రప్రజలపై పడిందని. ముఖ్యమంత్రి నిర్వాకంతో విద్యుత్ వినియోగదారుల జేబులుఖాళీ అవుతున్నాయని. రాష్ట్రవ్యాప్తంగా అప్రకటితవిద్యుత్ కోతలు పెరిగాయని టీడీపీ రాష్ట్రఅధికారప్రతినిధి సయ్యద్ రఫీ తెలిపారు.మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "విద్యుత్ కోతలతో అటుప్రజలు బెంబేలెత్తిపోతుంటే. పరిశ్రమలుమూతపడే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తిసంస్థల్నికాదని. బయటమార్కెట్లో అధికధరలకు విద్యుత్ కొంటూ కూడా జగన్ రెడ్డి విద్యుత్ కొరతలేకుండా చేయలేకపోయాడు. తనస్వార్థంతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనంచేసి గాలికివదిలేశాడు. 4ఏళ్లలో 7సార్లు విద్యుత్ ఛార్జీలుపెంచాడు. చంద్ర బాబు హయాంలో రూపాయివిద్యుత్ ఛార్జీ పెంచిందిలేదు. టీడీపీప్రభుత్వం 10వేల మెగా వాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తిచేస్తే. జగన్ రెడ్డి ఈ 4ఏళ్లలో ఒక్కమెగావాట్ కూడా ఉత్పత్తిచేయకపోగా. ఉన్నఉత్పత్తిని కూడా తగ్గించేశాడు.స్మార్ట్ మీటర్ల బిగింపు కాంట్రాక్ట్ ని రూ.30వేలకోట్లకు అదానీసంస్థకు కట్టబెట్టి రూ.12వేలకోట్లు కాజేసేందుకు పథకరచన చేశాడు.తాజాగా స్మార్ట్ మీటర్ల బిగింపుపేరుతో రూ.30వేలకోట్లు ఖర్చుకు సిద్ధమయ్యాడు.



తెనాలి పట్టణం 15వ వార్డు లో జనజాగృతి యాత్రలో భాగంగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ఈ దుర్మార్గమైన ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో .వీరు చేస్తున్న అరాచకాలు మోసాలను ప్రజలకు తెలియజేయాలని ఈ కార్యక్రమం పాల్గొన్న మాజీ మంత్రివర్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.

చైతన్యరథం

# రాష్ట్ర భవిష్యత్ కు భరోసాగా మహానాడు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ లో ఈనెల 20 వ తేదీన జరిపిన శతజయంతి వేడుకల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు, రాజకీయ, సినీ రంగాలకు చెందిన హేమాహేమీలు పాల్గొన్నారు. ఈ నెల 28 వ తేదీన ఎన్టీఆర్ జన్మదినం తో ఆ మహనీయుడు ఈ నేలపై జన్మించి నూరు వసంతాలు పూర్తవుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకునే టిడిపి ఆవిర్భావం నుంచి ప్రతి ఏటా ఆనవాయితీగా మే 27,28 తేదీలలో నిర్వహించే మహానాడును పెద్ద ఎత్తున నిర్వహించేందుకు టిడిపి సన్నాహాలు జరుపుతోంది. రాజమహేంద్రవరంలో జరుపతలపెట్టిన ఈ మహానాడు తో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని పార్టీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి. మహానాడు పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన 15 కమిటీల కు ఎప్పటి కప్పుడు మార్గదర్శనం చేస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చన్నాయుడు పర్యవేక్షిస్తున్నారు. పార్టీ లో రాష్ట్ర స్థాయి నాయకుని నుంచి క్షేత్రస్థాయిలో వున్న సామాన్య కార్యకర్త వరకు మహానాడును విజయవంతం చేయాలన్న పట్టుదల, కసి తో పనిచేస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్ కు దోహదపడే విధంగా మహానాడులో చేపట్టనున్న తీర్మానాలపై యనమల రామకృష్ణుడు నేతృత్వంలో కమిటీ కసరత్తు పూర్తి చేసింది. మహానాడులో 19 తీర్మానాలు చేసే అవకాశం ఉంది. ఆ తీర్మానాల ముసాయిదాను పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగే పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించి ఆమోదముద్ర వేయాల్సి వుంటుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రలో వివిధ వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా చూసారు. ఆయా వర్గాలు నుంచి స్వీకరించిన వినతులు, లోకేష్ పరిశీలనలో వెల్లడైన అంశాలను పరిగణలోకి తీసుకొని మహానాడు తీర్మానాలలో పొందుపరచే అవకాశం వుంది. రానున్న ఎన్నికలకు సంబంధించి పార్టీ ప్రకటించనున్న మేనిఫెస్టో కు మహానాడు తీర్మానాలు ఒక దిక్సూచిగా నిలువనున్నాయి. ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు, చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ పర్యటనలు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర లతో తెలుగుదేశం పార్టీ కేడర్ లో నూతనోత్సాహం ఉరకలేస్తోంది. ఇదే ఉత్సాహాన్ని రానున్న ఎన్నికల వరకు కొనసాగించే దిశగా పార్టీ అధినేత చంద్రబాబు నిరంతర కార్యక్రమాలతో ప్రణాళిక రూపొందించారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావటంతో పాటు మరో నాలుగు దశాబ్దాల పాటు అజేయంగా వుండేలా చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఆ క్రమంలోనే పార్టీలో ఆవిర్భావ సమయం నుంచి వున్న సీనియర్ నాయకుల తో పాటు యువతకు సైతం తగు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఆ దృష్టితోనే రానున్న ఎన్నికలలో 40 శాతం టికెట్ లు యువతకు కేటాయించాలనే దిశగా పార్టీ లో చర్చ జరుగుతున్నది. పార్టీ ఆవిర్భావం తర్వాత మునుపెన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితిలో తెలుగుదేశం వుంది. ఈ స్థితిలో చంద్రబాబు దూరదృష్టి, చాణక్యం తో పాటు లోకేష్ పోరాట పటిమ లు తెలుగుదేశం పార్టీకి రక్షా కవచంగా నిలిచాయి. రానున్న ఎన్నికలు రాష్ట్ర మనుగడ, భవిష్యత్ ను మలుపు తిప్పేవి అనటంలో సందేహమే లేదు. చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ సారథ్యంలో రాష్ట్ర భవిష్యత్ కు భరోసా లభించినట్టయింది. తెలుగుదేశం పార్టీకి అధికారంతో పాటు రాష్ట్ర భవిష్యత్ దేదీప్యమానంగా వెలుగొందే శు భగడియల కోసం యావత్ తెలుగుజాతి వేయికళ్లతో ఎదురుచూస్తోంది.











చైతన్యరథం

https://www.telugudesam.org/



73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 7 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే, ఒక్క చంద్రబాబు నాయుడు 15 వేల మెగావాట్లు ఉత్పత్తి చేశారు.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

## రాష్ట్ర సర్పంచుల హక్కుల కోసం పోరాటానికి దిగుతాం: వై.వీ.బీ

గ్రామ సచివాలయాలు, వాలంటీర్లను పంచాయతీలలో విలీనం చేసి, సర్పంచుల ఆధీనంలో వారు పనిచేసేలా ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షతన ప్రభుత్వ నిరుకుంశత్వాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఆర్థిక సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన రూ.8,660 కోట్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మా సర్పంచులను పూర్తిగా నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని, మా నిధులు మా గ్రామ



పంచాయతీల ఖాతాల్లో జమ చేయకుంటే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా గొండు శంకర్రావుని, పంచాయతీరాజ్ ఛాంబర్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా భానోజినాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లక్ష్మీ ముత్యాలరావు తెలిపారు.

## క్లస్టర్ కోఆర్డినేటర్‌ను అభినందించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్



శృంగవరపుకోట నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పర్యటనలో భాగంగా ఎస్.కోటకు వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి నిరంతరం అనుసరించగా, ఆమె వెంట ఉండి సహాయంగా ఉన్న జామి మండలం, రామయ్యపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, క్లస్టర్ కోఆర్డినేటర్ అయిన మాకిరెడ్డి శ్రీలక్ష్మిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు.

## జగన్‌ని విద్యుత్ ఛార్జీల కమీషన్ల దోపిడి కోరుగా అభివర్ణించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట మండలం, ఎల్.కోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద కరెంట్ కోతలు, ఛార్జీల పెంపులపై సాక్షి దినపత్రికలో అసత్యప్రచారాన్ని ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఐదేళ్లలో ఎప్పుడు పెంచలేదు, కరెంటు కోతల్లేవు. చంద్రన్న జగన్ చేతిలో పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షేమం ఉండేది కాదని అన్నారు. విద్యుత్ రంగంలో చంద్రన్న వేసిన కృషికి కృతజ్ఞత లేదు సరికదా పైగా నిందలు వేస్తున్నారు. ఆడలేక మద్దెల ఓడు అంటున్నారని అన్నారు. జగన్ లూటీ, అవినీతి కారణముగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాన్ని మోపారని అన్నారు. అనంతరం లక్కవరపుకోట మండలం, ఎల్.కోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి, వారి నివాసం వద్ద "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ముగింపు ఫోరమ్స్ ను విశాఖ టీడీపీ పార్టీ కార్యాలయానికి కారులో టీడీపీ జెండా పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం ఫోరమ్స్ లో ఉన్న 14 సమస్యల్లో ప్రధానంగా 10 సమస్యలను ఎక్కువగా నింపిన సమస్యలు నింపడం జరిగిందని అన్నారు. అనంతరం శృంగవరపుకోట మండలం, కిల్తంపాలెం పంచాయితీ,



కాపుసొంపురం గ్రామానికి చెందిన దాసరి అప్పారావు, ఆయన కుమార్తెలకు కొద్దీ రోజుల క్రితం ప్రమాదానిక గురయ్యారు, దీనివలన నడవలేని పరిస్థితిలో ఉన్న దాసరి అప్పారావును చూస్తూ వారి కుటుంబసభ్యులు తల్లిడిబోతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి గారు ప్రమాద బాధితులను పరామర్శించారు. బాధితులకు, వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి, అప్పారావు కు తగినంత వెంటనే కృతిమ కాలు ఏర్పాటు చేస్తానని భరోసాను ఇచ్చి, తక్షణమే 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.

## ఫ్యాబ్లో ఎస్కోబార్ ఆలోచనలే జగన్ చేస్తున్నాడు: చింతకాయల విజయ్

రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తూ, ఆశ్చర్యం కలిగిస్తున్నాయని, అవినాశ్ రెడ్డికోసం ముఖ్యమంత్రి మొత్తం వ్యవస్థలనే ఎందుకు పణంగా పెడుతున్నాడనే దానివెనకున్న చిదంబర రహస్యం ప్రజలకు తెలియాలని టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. మంగళగిరి లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "రాష్ట్రంలో జరుగుతున్న డెమోక్రసీ బ్యాక్ స్లైడింగ్ పై దేశమంతా ఆలోచించాలి. ఎన్నో సంవత్సరాల క్రితం హైకోర్ట్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ రాకేశ్ ఒక తీర్పుసందర్భంలో ఆ మాటవాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కూలదో సేలా జగన్ రెడ్డి తీరుఉంది. అవినాశ్ రెడ్డి ఆసుపత్రిలో నాటకాలు ఆడుతుంటే, వైసీపీనేతుల, కార్యకర్తలు సీబీఐని అడ్డుకోవడం, స్థానిక పోలీసులు సీబీఐకి సహ కరించకుండా వారి విధి నిర్వహణకు అడ్డుతగలడం దేనికిసంకేతం అని, మర్డర్ కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్‌రెడ్డి ని అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందా అని, దాన్ని పరిష్కరించడం పోలీసులు, ముఖ్యమంత్రి వల్ల కాదా అని ప్రశ్నించారు. గతంలో నన్ను అరెస్ట్ చేయడానికి సీఐడీ అత్యుత్సాహంతో వ్యవహరించలేదా? నేనులేని సమయంలో నా ఇంటిపైకి సీఐడీఅధికారుల్ని పంపి, 5ఏళ్లవయసున్న నాకూతుర్ని విచారించి భయభ్రాంతులకు గురిచేశారు. ఇంటి గోడలుదూకి మరీ అచ్చెన్నాయుడిని అరెస్ట్ చేసినప్పుడు రాని శాంతిభద్రతల సమస్య అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తే వస్తుందా అని ప్రశ్నించారు. మాజీమంత్రులు నారాయణ, రవీంద్రలను అరెస్ట్ చేసినప్పుడు పోలీస్ శాఖ, ప్రభుత్వానికీ ఇలాంటి కుంటిసాకులు ఎందుకుచెప్పలేదు? అవినాశ్ రెడ్డిని కాపాడటానికి ముఖ్యమంత్రి ఆఖరికి తనతండ్రి కుటుంబాన్నికూడా పక్కనపెట్టి, ఇంతగా అధికారదుర్వినియోగానికి ఎందుకు పాల్పడుతు న్నాడో ఆయనే సమాధానం చెప్పాలని, ఫ్యాబ్లో ఎస్కోబార్ ఆలోచనలే జగన్ రెడ్డిచేస్తున్నాడు. ముఖ్యమంత్రి చర్యల్లో ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదం కనిపిస్తోందని, కొలంబియాలో ఉండే డాన్ ఫ్లాబ్లో ఎస్కోబార్ తనకు శిక్షవేస్తారన్న భయంతో, ఆఖ రికి కోర్టునే బాంబులతో పేల్చేశాడు. అలాంటి వ్యక్తి ఆలోచనలే జగన్ నేడు అమలు చేస్తున్నాడు. మర్డర్ కేసులో నిందితుడిగా ఉన్నవ్యక్తిని కాపాడటంకోసం రాజ్యాంగాన్నే దుర్వినియోగం చేస్తున్నాడు. ముఖ్యమంత్రి చర్యల్లో ప్రజాస్వామ్యా నికి పొంచి ఉన్నప్రమాదం కనిపిస్తోంది. వివేకానందరెడ్డి హత్యపై ఇష్టమొచ్చిన ట్టు మాట్లాడవద్దని, ఆయన్ని చంపింది ఆస్తికోసం కాదని, జగన్ చెల్లి షర్మిలే చెప్పింది. ఆమెవ్యాఖ్యలపై అన్నస్థానంలో ఉన్నవ్యక్తి ఇంతవరకు స్పందించలేదం టే, అతను ఎవరికోసం పనిచేస్తున్నాడో అర్థమవుతోంది. తల్లిచెప్పినా, చెల్లిచెప్పి నా ముఖ్యమంత్రి స్పందించడు. అవినాశ్ రెడ్డి అరెస్ట్ పై మాట్లాడిన మీడియాపై మాత్రం దాడిచేస్తారు. జగన్ రెడ్డికి ఉన్న సొంతఎంపీలబలంతో కేంద్రంలోని ప్రభు త్వం నడిచే పరిస్థితేగానీఉండిఉంటే, దేశవ్యాప్తంగా ఎప్పుడో నియంతపాలనకు శ్రీకారంచుట్టేవాడు. డిక్టేటర్ అంటే ఎలాఉంటాడో చెప్పడానికి జగన్ పెద్ద ఉదాహరణ. అవినాశ్ రెడ్డిలాగా అనుచరుల్ని అడ్డంపెట్టుకొని తాము తప్పించుకోలేదు. నిర్భయంగానిజాయితీతో జగన్ రెడ్డి పెట్టిన తప్పుడుకేసుల్ని ఎదుర్కొన్నాం. అవినాశ్ రెడ్డి తల్లిఆరోగ్యపరిస్థితి విషమిస్తే, ఆమెను హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాలకు ఎందుకు తరలించరు? ఆమెను అడ్డుపెట్టుకొని అవినాశ్ రెడ్డి అతని బంధువుల ఆసుపత్రిలో దాక్కుంటే, జగన్ అతనికి రక్షణగా తనపార్టీ నేతలు, కార్యకర్తలు, పోలీసుల్ని నిలపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం కాదా? తమకు ఈప్రభుత్వం సీఐడీతో తప్పుడు నోటీసులు ఇచ్చి, అరెస్ట్‌కు ప్రయ త్నించినప్పుడు తాము అవినాశ్ రెడ్డిలాగా తప్పించుకోలేదు. నిజాయితీతో, నిర్భయంగా బయటకొచ్చి వ్యవస్థలకు సహకరించాము.



అదీ మానాయకుడు మాకు నేర్పిన సంస్కారం, సభ్యత. సీబీఐవిచారణకు రమ్మంటే ప్రధానమంత్రైనా రావాల్సిందే. అవినాశ్ రెడ్డి ఎంత? అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడటమే మాలక్ష్యం. దానికోసం తెలుగుదేశంపార్టీ ఎంతదూరమైనా వెళ్తుంది. అవినాశ్ రెడ్డిని సీబీఐ వదిలేస్తే, భవిష్యత్ లో ఏ కేసులోనూ అసలుదోషుల్ని అరెస్ట్ చేయలేదు. కనీసం వారిఇంటి త లుపుకూడా తట్టలేదు. రాజ్యాంగరక్షణకోసం న్యాయ వ్యవస్థనుంచి వచ్చిన గవర్నర్ వెంటనే స్పందించాలి. రాష్ట్రంలో సీబీఐని బెదిరించడం, జడ్జీలను తిట్టడం, పోలీసుల్ని బూతులు తిట్టడం లాంటి నీతిమాలిన పనులకు శ్రీకారం చుట్టింది జగన్‌నే. ఆయన ఇలాంటి పనులు చేస్తున్నది కేవలం తనతమ్ముడు అవినాశ్ రెడ్డిని కాపాడుకోవడానికే. అవినాశ్ రెడ్డి 27వ తేదీవరకు ఎందుకు వ్యవధికావాలంటు న్నాడు? అప్పటికీ ఏం చేయాలని అవినాశ్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారు? తన తమ్ముడి అరెస్ట్ లో జరుగుతున్న పరిణామాలపై జగన్ రెడ్డి తక్షణమే స్పం దించాలి. మీడియాముందుకొచ్చి ప్రజలకు వాస్తవాలుచెప్పాలి. సీబీఐ ప్రొసీజర్ ప్రకారం ఏపీ పోలీసుల్ని రిక్వెస్ట్ చేస్తున్నారు. వారు సీబీఐకి సహకరించాలి. దాని కి విరుద్ధంగా ఏపీ పోలీస్ పనిచేస్తే, వెంటనే సీబీఐ నెక్స్ట్ స్టెప్ వేసి, గవర్నర్ని కలవాలి. హత్యకేసులో ఉన్నవ్యక్తి ఎంపీఅయినా, ఎమ్మెల్యే అయినా అతన్ని వి చారించరా? అతన్ని సీబీఐ అరెస్ట్ చేయలేదా? అప్పుడు ప్రజలు సీబీఐని ఏమం టారు? ఎస్వీమోహన్ రెడ్డి శాంతిభద్రతలసమస్య వస్తుందని చెప్పడం పరోక్షంగా సీబీఐని హెచ్చరించడంకాదా?" అని విజయ్ ప్రశ్నించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి అరాచక పాలనతో సంక్షోభంలో చిక్కుకుపోయిన రాష్ట్రాని కాపాడ కలిగిని ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడే. ఆయన నేతృత్వంలో పనిచేయడం మా అదృష్టం

– దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# శరవేగంగా మహానాడు ఏర్పాట్లు: దేవినేని





ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం, వేమగిరిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు సభాస్థలి వద్ద పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పరిశీలించారు. పనులు ఏ మేరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు ఈ ప్రాంతంలో జరగడం టిడిపి కుటుంబ సభ్యులకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధానంగా ప్రజల సమస్యలు, ఈ ప్రభుత్వం 4ఏళ్లలో తీసుకున్న నిర్ణయాల ప్రభావంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని మహానాడులో ప్రధానంగా చర్చిస్తామని తెలిపారు. ఇప్పుడు జరిగే మహానాడు ఎన్నికలకు ముందు జరిగేది కాబట్టి ప్రధానాంశాలుం టాయని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు టీడీపీ రద్దు చేస్తుంది అనేది అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యమే తెలుగుదేశం పార్టీ అన్న ఆయన ఎన్.టీ.రామారావు సంక్షేమ పథకాలకు ఆద్యుడని కొనియాడారు. ముఖ్యమంత్రులు ఎందరొచ్చినా ఆయన అమలు చేసిన పథకాలనే మార్చి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉన్నపథకాలను మరింత ఎఫెక్టీవ్ గా , అసలైన అర్హులకు లబ్ధి కలిగేలా వారికి అమలుచేయాలని తెలిపారు. వాళ్ల మనుషులకు మాత్రమే పథకాలు అమలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఎస్సీలకు సంబంధించి 27 పథకాలు రద్దు చేశాడని, వాటిని టీడీపీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడున్న పథకాల లోటుపాట్లపై కచ్చితంగా సమీక్ష చేస్తామని తెలిపారు. తెలుగుదేశం అంటేనే సంక్షేమ పథకాలని ప్రజల సమస్యలకు పరిష్కారమే టీడీపీ అమలు చేసే సంక్షేమమని దేవినేని తెలిపారు.

# పూళ్ళ గ్రామంలో వైసిపికి భారీ షాక్

భీమడోలు కాంపు కార్యాలయంలో ఏలురు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు వైసిపికి చెందిన కల్లి అప్పారావు అచ్చెన్నాయుడు పసుపు కండువా కప్పి అహ్వానించారు. రాష్ట్రం అన్నిరంగాలలో వెనుకబడి పోవటం వలనే టిడిపిలో చేరా అని కల్లి అపారావు తెలిపారు. ఇంకా నియోజకవర్గంలో చాలా మంది పిలుపు కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రాభివృధి ఆకాంక్షించే వారు అందరూ తెదెపాకు మద్దతు ఇవ్వాలి అని గన్ని పిలుపు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిరిబత్తిన వీరవెంకట సత్యనారాయణ, కరణం పెద్దిరాజు, దూసనపూడి పుల్లయ్య నాయుడు, వోచర్ల శ్రీనివాస్, వడ్డీ సత్యనారాయణ, పెద్దిరెడ్డి సురేష్ , పేద సత్యనారాయణ, రామిశెట్టి బుజ్జిగోపాల్, షేక్ మీరా,



గేదెలరామారావు, అగరత్తుల వెంకట సత్యనారాయణ, ముసల సూర్యచంద్రరావు, బలే శ్రీనివాసరావు, ఏలూరు ఏసుబాబు, మద్దుల ప్రసాద్, గురువెల్ల శంకర్, అంగులూరి పండు, మరడాని ప్రసాద్, అన్నెపు వెంకన్న, మణికంఠ, శేషపు శేషగిరి, కమ్మ పద్మ, పైడిమాల యుగంధర్, యడ్లపల్లి రామకృష్ణ, దుంగ రమణ తదితరులు పాల్గొన్నారు.

# సత్రంపాడులో ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ: అచ్చెన్నాయుడు





మొన్నటి తరానికి సినీ కథా నాయకులుగా నిన్నటి తరానికి ప్రజానాయకులుగా నేటి తరానికి యుగపురుషులుగా తరతరాలకు తన్మయులను చేసే శక్తి ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహాన్ని ఏలూరులోని సత్రంపాడులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు, శాసనసభ పక్ష ఉపనేత, కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు విచ్చేసిన అచ్చెన్నాయుడుకి ఘన స్వాగతం పలికిన ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, బడేటి రాధాకృష్ణయ్య, అనంతరం, భారీ ర్యాలీతో సత్రంపాడులో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ సభాస్థలికి చేరుకుని విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## అల్లవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



అల్లవరం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పడ్డి ఎలీషరాజు అధ్యక్షతన జరిగిన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన తుగ్లక్ పాలన చేస్తున్నాడని, ప్రజలందరూ ధరలు పెరిగిపోయి నాన అవస్థలు పడుతున్నారని కనీసం ప్రభుత్వం ధరలు తగ్గించి వారిని ఆదుకోవాలని తుమ్మలపల్లి గ్రామంలో గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు 5 కోట్ల రూపాయలతో గ్రామని అభివృద్ధి చేశామని. రాబోయే రోజుల్లో కూడా గ్రామాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు.

## ఎన్టీఆర్ శకపురుషుడులో నెల్లూరు జర్నలిస్టు జయప్రతాప్‌రెడ్డికి స్థానం






కావలి సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్‌రెడ్డికి అరపేజి లభించిన వైనం పై సర్వత్రా హర్షం, ఎన్టీఆర్ జీవిత విశేషాలకు సంబంధించి రూపొందించిన ఈ పుస్తకంలో నెల్లూరు జిల్లా కావలితో ఎన్టీఆర్ మధుర స్మృతులు కొన్నింటిని ఇందులో నిక్షిప్తం చేశారు. ముంగమూరు నర్సరీలో ఎన్టీఆర్ నాటిన చెట్టు, కావలి ఆర్ అండ్ బిలో తుఫాన్ సంక్షోభంలో పాత్రికేయుల సమావేశం ఫోటో లకు పుస్తకంలో చోటు కల్పించారు. ఎన్టీఆర్‌ను ఇంటర్వ్యూ చేసిన జిల్లాలోని ఏకైక జర్నలిస్టుగా, జయప్రతాప్‌రెడ్డికి ఎన్టీఆర్‌తో మంచి అనుబంధం పేరు పెట్టి పిలిచేంతగా నాడు కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ శత జయంత్యుత్సవ సావనీర్ కమిటీ ఛైర్మన్ జనార్ధన్, అట్లూరి నారాయణలు జయ ప్రతాప్‌రెడ్డికి పుస్తకంలో అర పేజీ కేటాయించారు. ఎన్టీఆర్ శకపురుషుడు పుస్తకంలో కావలి సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డికి అరపేజి లభించిన వైనంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు.



హిందూపురం నియోజకవర్గంలో ఇదేం ఖర్మ ముగింపు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో విలేఖరుల సమావేశంలో నిర్వహించారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

స్కిల్ డెవలప్మెంట్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య ఇలా ఎన్నో మంచి పథకాలతో బీసీలను విద్యావంతుల్ని చేయడానికి చంద్రన్న తాపత్రయపడ్డారు. కానీ నేడు జగన్‌రెడ్డి చదువులు దూరం చేసి ఉద్ధరించానంటూ ప్రచారం చేసుకుంటున్నాడు.

- కొల్లు రవీంద్ర,బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు





## ఎన్టీఆర్ మానస సరోవరాన్ని పునరుద్ధరించాలని వినతి

గుంటూరు పట్టణంలోని ఎన్టీఆర్ మానస సరోవరాన్ని తిరిగి అత్యాధునిక హంగులతో పునరుద్ధరించి ప్రజలకు వాడుకలోకి తేవాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ కీర్తికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ మానస సరోవరాన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.



## టిడిపి జిల్లా కార్యాలయానికి ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలు

విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని "ఇదేమి ఖర్మ"లోని ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను ఆటోనగర్‌లోని జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే రామమోహన్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, విజయవాడ కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, నాయకులు ఈశ్వర్, రమణ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నూతన వాటర్ ట్యాంకర్ పరిశీలన



కొమ్మిరెడ్డిపల్లిలో దొడ్డ మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ట్యాంకర్‌ని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీడీపీ నాయకులు జీవి ఆంజనేయులు, ప్రతిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మలపాటి శ్రీధర్, వైవి ఆంజనేయులు, చదలవాడ అరవింద బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, కోడెల శివరాం పిలుపునిచ్చారు. నరసరావుపేటలోని జమిందార్ ఫంక్షన్ హాలులో సోమవారం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు, పల్నాడు జిల్లా మినీ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం కార్యకర్తలదేనన్నారు. యువగళం సంఘీభావ పాదయాత్రతో వైసీపీ వెన్నులో వణుకు మొదలైందని, ప్రభుత్వ ఆరాచకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం పల్నాడు జిల్లా టిడిపి బిసి సెల్, ఎస్సీ సెల్ కమిటీలను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశు



సొరయ్య, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మన్నవ మోహన్ కృష్ణ, వేల్పుల సింహాద్రి యాదవ్, నల్లపాటి రాము, తాత జయప్రకాష్ నారాయణ, వెన్నా సాంబశివ రెడ్డి, వల్లెపు నాగేశ్వరరావు, పూదోట సునీల్, దారు నాయక్, కనుమూరి బాజి, వందనా దేవి, ఇన్నగంటి జగదీష్, షేక్ కరిముల్లా, మనుకొండ శివ ప్రసాద్, చోట శ్రీనివాస్ రావు, షమిమ్ ఖాన్, గొట్టిపాటి జనార్ధన్ బాబు, కొట్టా కిరణ్, మద్దూరి వీర రెడ్డి, కుమ్మేత కోటి రెడ్డి, దాసరి ఉదయ్ శ్రీ, కుర్రి శివ రెడ్డి, కూరపాటి హనుమంతరావు, మున్నా రాంబాబు, సాతులురి కుమార్, కోటా నాయక్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోర్టు పేరుతో ఎంతకాలం మోసం చేస్తారు?

పోర్టు నిర్మాణంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదని, పోర్టు పేరుతో ఇంకా ఎంతకాలం బందరు ప్రజలను మోసం చేస్తారు? పేర్నినాని.. అంటూ మచిలీపట్నం టీడీపీ నేతలు ప్రశ్నించారు. సోమవారం మచిలీపట్టణం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పేర్ని నాని కుటుంబ నాటకాలు చూసి ప్రజలు విసిగిపోయారని, తమ రాజకీయ లబ్ధి కోసం పోర్టను అడ్డుపెట్టుకోవడం దుర్మార్గమన్నారు. నాడు తండ్రి, నేడు తనయుడు సైతం ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారని, ఎన్నికల సమయంలోనే పేర్ని కుటుంబానికి పోర్టు గుర్తుకు వస్తోందన్నారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలోనే బందర్ పోర్ట్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో 2013లో మరోసారి శంకుస్థాపన చేశారు. ముచ్చటగా మూడోసారి ఎన్నికల వేళ మరోమారు శంకుస్థాపన చేశారు. మూడుసార్లు పేర్ని నాని ఆయా ప్రభుత్వాల్లో కీలక నేతగా ఉన్నారు. కానీ నేడు తిరిగి పోర్టుకు శంకుస్థాపన చేయడం జరగాలి చెల్లికి పెళ్లి మళ్లీ, మళ్లీ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అసలు పోర్టు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు వచ్చాయా? ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు? నిర్మాణ బాధ్యతలు చేపట్టే కంపెనీ వివరాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ఎప్పుడు చేపట్టారు? ఎంత భూసేకరణ చేశారు? అనే విషయాలు ప్రజలకు వెల్లడించకుండానే పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ నాయకుల ఆడుతున్న నాటకాలు ఎంతకాలం చెల్లవని, తీర ప్రాంత ప్రజల ఆశలతో చెలగాటం ఆడాలని చూస్తే సహించేది లేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో కొల్లు రవీంద్ర మాజీ మంత్రిగా ఉన్న సమయంలో మచిలీపట్నం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, రూ.2 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మచిలీపట్నం అభివృద్ధిపై దమ్ముంటే టీడీపీతో చర్చకు రావాలని పేర్ని నానికి టీడీపీ నేతలు సవాల్ విసిరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడం, దాచుకోవడం తప్ప కొత్తగా సాధించిందేమీ లేదని, ప్రజలను మోసం చేయాలనే ఆలోచన ఇకనైనా మానుకోవాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే వైసీపీకి, పేర్ని నానికి తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ, కుంచె దుర్గ ప్రసాద్ నాని, కాగిత వెంకటేశ్వర్ రావు, పాషా, రాము పాల్గొన్నారు.

# గన్నవరంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవవర్గంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు గత ఆదివారం సాయంత్రం గన్నవరంలోని ఎస్.ఎం కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథులు ఎమ్.ఏ షరీఫ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి, శాసనమండలి మాజీ చైర్మన్ మాట్లాడుతూ... ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్... రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత వస్త్రాలు, పేదలకు గృహ నిర్మాణం, రైతులకు హార్స్ పవర్‌కు విద్యుత్, మహిళలకు సమాన ఆస్తి హక్కు తదితర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఎన్టీఆర్ లాంటి మహానాయకుడు స్థాపించిన పార్టీలో పనిచేయడం సంతోషంగా ఉందని, ఎన్టీఆర్



ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు వచ్చే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మండలి బుద్ధ ప్రసాద్, కొల్లు రవీంద్ర, రాజ్యసభ మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోడె ప్రసాద్, గుడివాడ, పామర్రు, పేడన నియోజకవర్గాల ఇన్చార్జులు రావి వెంకటేశ్వరరావు, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు వద్రణం హరిబాబు నాయుడు తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దొంతు చిన్న, చిరుమామిళ్ల సూర్యం, అళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, వీరంకి వెంకట గురుమూర్తి, బొడ్డు వేణుగోపాల్, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాళ్లు మూల్పూరు సాయి కళ్యాణి, యార్లగడ్డ సుచరిత, తలశీల స్వర్ణలత, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన రామారావు, ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, గూడవల్లి నరసయ్య, కోనేరు సందీప్,గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమా, మండవ లక్ష్మి, జూపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



తెలుగువారి ఆత్మ గౌరవం ఇన్నేళ్ళు పదిలంగా ఉందంటే అందుకు కారణం ఎన్టీఆర్. మద్రాసీలు అని పిలువబడే మనకి తెలుగువారిగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్

– అబ్దుల్ అజీజ్, నెల్లూరు టిడిపి పార్లమేంట్ అధ్యక్షులు

# రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి పాలనే: నక్కా ఆనంద్‌బాబు





వేమూరులోని ఎన్టీఆర్ పురవేదిక వద్ద "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "ముగింపు బహిరంగ సభ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. ఇదెం ఖర్మ మన రాష్ట్రానికి క్యాంపైన్ లో సేకరించిన ఫార్మ్స్‌ను వేమూరు నియోజక వర్గం నుంచి ఒక వాహనంలో పార్లమెంటరీ నియోజక వర్గ హెడ్ క్వార్టర్ అయిన బాపట్ల ఆఫీస్‌కు వాహనాలకు సీబీఎన్ ఫోటోలు, ఐకీఎంఆర్ టూవే స్టిక్కర్లను అంటించి పాటు పార్టీ జెండాలు కూడా తగిలించి ఈ వాహనాన్ని ఆనంద బాబు పార్టీ జెండా ఊపి బాపట్ల ఆఫీస్‌కి పంపించారు. నేడు బాపట్ల జరగబోవు మినీ మహానాడు కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపిని గెలిపించాలని జనం సిద్ధమయ్యారని. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా ఆనందంగా లేదు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు జగన్ నమ్మకద్రోహం చేశాడని అన్నారు. బాబు రావాలి అంటే బాబు రావాలి అని యువత కోరుకుంటోంది. రైతులు పండించిన ధాన్యం బస్తాలలో కూడా ఈ ప్రభుత్వం బొక్కుడు మొదలు పెట్టిందన్నారు. జగన్ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టుపట్టించాడు. వ్యవసాయాన్ని పూర్తిగా సర్వ నాశనం చేశాడని, ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే రాష్ట్రంలో ఎపి నెంబర్ 1గా చేరుకుందన్నారు. ఆడవాళ్లపై అత్యాచారాల్లో నెంబర్ 1గా ఎపి మారింది. ఇవన్నీ చూస్తుంటే చాలా బాధేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి పాలనే, ఈ అవినీతి పాలన పోవాలి అంటే తెలుగుదేశం రావాలి. టిడిపి మద్దతు దారులు అంతా పేదలే. టిడిపి పుట్టిందే పేదరికం లేని సమాజం కోసం. సంక్షేమం మొదలు పెట్టిందే తెలుగుదేశం పార్టీ. మేము వస్తే సంక్షేమం ఆపడం కాదు. మెరుగైన సంక్షేమం ఇస్తామని ఆనంద్‌బాబు వ్యాఖ్యానించారు.

# ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవయలం అన్న నినాదంతో ఎన్టీఆర్ టిడిపి స్థాపించారు: అబ్దుల్ అజీజ్



నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, పొలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు. మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించి. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్ ప్రారంభ ప్రసంగం చేశారు. టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి సభా అధ్యక్షత వహించారు. అనంతరం కొన్ని రంగాల వారికి ఎన్టీఆర్ గౌరవ పురస్కారాలు అందించారు. విశిష్ట అతిథులను సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. తెలుగువారి ఆత్మ గౌరవం ఇన్నేళ్ళు పదిలంగా ఉందంటే అందుకు కారణం ఎన్టీఆర్ అని అన్నారు. మద్రాసీలు అని పిలువబడే మనకి తెలుగువారిగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. సినీ రంగం లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. రికార్డులు తిరగరాశారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవయలం అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీనీ స్థాపించి పేదలకు అండగా నిలిచారు. పేద ప్రజల గుండెల్లో చిరకాల స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాసిమ్ సునీల్ కుమార్, కురుగొండ్ల రామక్రిష్ణ, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాలెపాటి సుబ్బా నాయుడు, కొమ్మి లక్ష్మి నాయుడు, కంభం విజయరామీ రెడ్డి, తాళ్ళపాక అనురాధ, జెడ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి గ్రావెల్ మాఫియాపై ధ్వజమెత్తిన మాలేపాటి



కావలి నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి కార్యాలయం నుండి కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి చేరుకొని ఆర్డీవోని కలిసి కావలిలో జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణా గురించి వివరించారు. అనంతరం ఆర్డిఓకి గ్రావెల్ మాఫియాపై వినతి పత్రాన్ని అందించారు. ఈ గ్రావెల్ మాఫియా గురించి మైనింగ్ అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదని ఈ సమస్యను పరిష్కరించేంతవరకు తాను ఇక్కడి నుంచి వెళ్లనని ఆర్డిఓ ఆఫీస్ ఎదురు బైఠాయించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికార వై.సి.పి నాయుకులు చేస్తున్న గ్రావెల్, మట్టి, ఇసుక సహజ వనరుల దోపిడీ ఎదేచ్ఛాగా సాగుతుందని పత్రికా విలేకరుల సమక్షంలో తెలిపారు. ఈ మాఫియా గుట్టురట్టు తేల్చేంతవరకు తాను ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## తిరుపతిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ముగింపు కార్యక్రమం



ఇదేం ఖర్మ మన తిరుపతికి అనే కార్యక్రమం ద్వారా క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ పరిధిలో మీరు సేకరించిన తిరుపతి నియోజకవర్గ సమస్యల కరపత్రములను 53,245 వేల గృహములను సందర్శించి 36,232 మిస్డ్ కాల్స్ ఇవ్వడం జరిగింది. కరపత్రాలను తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ ఇంటి నుండి ర్యాలీగా తిరుపతి పార్లమెంటు పార్టీ కార్యాలయంకు వెళ్లి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్‌కి వాటిని అందించారు.



ప్రకాశం జిల్లా, గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొటున్న సమస్యలను నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి అడిగి తెలుసుకొని, వారి అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా టిడిపి నాయకులు నమోదు చేసుకున్నారు.

---



తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు, జన్ విజయ్ కుమార్, గోరంట్ల రవికుమార్, నారపుశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ప్రజల నుండి సేకరించిన ప్రజా సమస్యలు, వినతి పత్రాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఊపి పంపించారు.

## భావితరాల భవిష్యత్తు కోసం యువగళం

ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో మన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలసి "యువగళం" పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



ఈదురు గాలులు, వడగండ్ల వర్షంతో అరటి, బొప్పాయి రైతులు భారీ స్థాయిలో నష్టపోతే ఇప్పటివరకు అధికారులు ఎవరూ ఇటువైపు రాకపోవడం బాధకరం

– పరిటాల శ్రీరాం, మాజీ మంత్రి

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి: శ్రీరామ్



గాలివానకు అపార పంట నష్టం వాటిల్లితే కనీసం రైతులను పరామర్శించే దిక్కు కూడా లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈదురు గాలులు, వడగండ్ల వర్షంతో ధర్మవరం మండలం ఉప్పనేసిన పల్లి గ్రామంలో అపార నష్టం వాటిల్లింది. సుమారు 20 మంది రైతులు సాగుచేసిన 100 ఎకరాలు అరటి, 50 ఎకరాలు బొప్పాయి నేలకొరిగి కోట్లలో నష్టపోయారు. అదేవిధంగా మొక్కజొన్న పంటను సాగు చేసి పంటను తొలగించే సమయంలో పంట అంతా నేలమట్టమైంది. విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గ్రామానికి వెళ్లి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను పరామర్శించారు. రైతులు ఎంత పెట్టుబడులు పెట్టారు ఎంతవరకు నష్టపోయారన్నది ఆరా తీశారు. ఇప్పటివరకు ఎవరైనా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ గ్రామానికి వచ్చి పంట నష్ట వివరాలు తెలుసుకున్నారా అన్నది ఆరా తీశారు. ఇప్పటివరకు తమ గ్రామానికి ఎవరూ రాలేదని పరామర్శించే దిక్కు లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంకు సమీపంలో ఇంత భారీ స్థాయిలో నష్టం వాటిల్లితే ఇంతవరకు అధికారులు ఎవరూ ఇటువైపు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. తమది రైతు ప్రభుత్వమని చెప్పుకునే సీఎం జగన్ ఇప్పటివరకు ఒక రైతుకు కూడా భరోసా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయాలు వీడి క్షేత్రస్థాయికి వచ్చి జరిగిన పంట నష్టం పై నివేదికల ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రభుత్వం కూడా రైతులకు జరిగిన పంట నష్టానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన గుండాలను తక్షణమే అరెస్ట్ చేయాలి



హైదరాబాద్, కర్నూలులో ఎం.పి.అవినాష్ రెడ్డి గుండాలు జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డోన్ పట్టణంలో పాతబస్టాండు నుండి డిఎస్పీ ఆఫీస్ వరకు నిరసన చేపట్టి డిఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఎం.పి.అవినాష్ రెడ్డి గుండాలు జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. అదేవిధంగా జర్నలిస్టులపై దాడులుకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చాటకొండ శ్రీనివాసులు, బెస్తా మల్లిఖార్జున, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ధర్మవరం గౌతమ్ రెడ్డి, మల్లెంపల్లె జయన్న, సీపీఐ రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కరెంట్ కోతలు కనబడటం లేదా జగన్



ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి పత్రికా సోదరులతో మాట్లాడుతూ కరెంట్ కోతల విషయంలో అధికార వైసిపి పార్టీ నాయకుల తీరుపై, సాక్షి పత్రిక కథనాలపై తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల సాక్షి పత్రికలో ప్రచురితమైన " కోతల్లేని కరెంట్ " పేపర్‌ను చింపి తన నిరసన వ్యక్తం చేశారు. సాక్షి పేపర్ వైసిపి ముఖ్యమంత్రి జగన్, వైసిపి నాయకుల అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేసే టిష్యూ పేపర్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కరెంటు కోతలతో, తీవ్ర ఉష్ణోగ్రతలతో ఉక్కపోతలకు ప్రజలు అల్లాడిపోతుంటే మీకు మీ నాయకులకు కనబడటం లేదా జగన్ అని మండిపడ్డారు.

# సార్వత్రిక ఎన్నికలకు కమిటీలు వేసుకుని పటిష్టంగా వెళ్దాం



ధర్మవరం పట్టణంలో గల 40 వార్డుల్లో వార్డు కమిటీలు, బూత్ కన్వీనర్లు, సెక్షన్ ఇన్చార్జులు తదితర నియామక కమిటీలను పూర్తిస్థాయిలో నిర్మాణాత్మకంగా పూర్తి చేసుకుని సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త సంసిద్ధులు కావాలని టిడిపి నాయకులు వార్డు కమిటీ సమావేశంలో వార్డు కమిటీ నాయకులతో పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో తెలుగుదేశంపార్టీ బలోపేతం చేయడానికి పట్టణంలో గల 40 వార్డులలో ఉన్న 104 పోలింగ్ బూతులలో 50 ఇళ్లకు ఒక సెక్షన్ ఇన్చార్జిని నియామకం చేయుటకు 31వ వార్డు, సత్యసాయినగర్, గిర్రాజుకాలనీ వార్డ్ కమిటీలతోను,వార్డు ముఖ్య నాయకులతో వార్డులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డ్ నాయకుల్ని కార్యకర్తలను ఉద్దేశించి తెదేపా నాయకులు పలు కీలకమైన సూచనలు చేశారు. 50 ఇళ్లలో ఉన్న ఓటర్లు ఓటర్ లిస్ట్ లో ఉన్నారా,లేదా అనే విషయాన్ని పగడ్బందీగ ఒక బుక్ లెట్ లో పొందుపరచాల్సి ఉంటుందని, ఒకవేళ ఓటర్ గా నమోదు కాకపోతే సంబంధిత సెక్షన్ ఇంచార్జి వారితో ఓటరుగా నమోదు చేయించాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు.



రాప్తాడు నియోజకవర్గం నుంచి కుమ్మర సాధికార సమితి హిందూపురం పార్లమెంటు కన్వీనర్‌గా నియమింపబడిన కుమ్మర రామాంజనేయులు క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీతను కలిసి కృతజ్ఞతలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పోతలయ్య, రాష్ట్ర డైరెక్టర్ ఓబులపతి, అనంతపురం పార్లమెంటు కన్వీనర్ ప్రదీప్, అనంతపురం రూరల్ మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ నుండి టీడీపీలోకి వలసలు



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలం పిల్లగుండ్లు తిప్పేస్వామి భాజయ్య పాళ్యం గ్రామానికి చెందిన తిమ్మరాజు 10 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసిన మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈరన్న,నియోజకవర్గ ఆర్‌టిఎస్ ట్రైనర్ రామకృష్ణ, హనుమంత రెడ్డి, ఉమేష్, మురళి, తిమ్మారెడ్డి, శ్రీనివాస్, హనుమంతరాయప్ప, హులీకుంటా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ గురుకుల పాఠశాలలో సీట్లు ఇవ్వాలి



ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ముస్లిం మైనార్టీ కుటుంబాల విద్యార్థులందరికీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు కల్పించాలని జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో అధికారులకు తెలుగుదేశం పార్టీ మైనార్టీ కమిటీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని గార్లదిన్నె మండల కేంద్రంలో మైనార్టీ గురుకుల పాఠశాల యందు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వము తరపున విద్యను బోధిస్తున్నారు. మైనార్టీలు అక్షరాస్యతలో ఎస్సీ, ఎస్టీ, బీసీల కంటే చాలా వెనక్కి ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తరపున దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశం ఇస్తే, తమ పిల్లలు విద్యను అభ్యసించి అక్షరాస్యత శాతం పెరుగుతుందని తల్లిదండ్రులు ఆశిస్తున్నారని అన్నారు.

పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం, పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు - ధర్మవరం సూపర్ లీగ్‌ను ఆత్మకూరు మండలం, పియాలేరు గ్రామంలో జరుగుచున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆత్మకూరు - సిద్దరాంపురం జట్ల మొదటి మ్యాచ్‌ను పరిటాల సునీతమ్మ మండల నాయకులతో కలసి మధ్య మ్యాచ్ ను ప్రారంభించారు.



రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పాలనలో బాధితులుగా మారిన వివిధవర్గాల ప్రజల కష్టాలు తీరాలంటే రాక్షసపాలనను అంతమొందించి చంద్రన్న నేతృత్వంలో ప్రజాప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే ఏకైక మార్గం.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి







## ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

ఏలూరు పట్టణంలోని సంత్రంపాడులో ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహాన్ని సోమవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహాన్ని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి , పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పలు సంయుక్తంగా సోమవారం ఆవిష్కరించారు. తెలుగు వారి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాప్తి చెందించడం లో ఎన్టీఆర్ చిరస్మరణీయులని మాజీ మంత్రి యనమల చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ అన్ని వర్గాల సమాన అభ్యున్నతికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు పేరుగాంచారని చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరి బాబు రాజు, తోటకూర శ్రీనివాస్, ఆడబాల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు టిడిపిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

ప్రజలు తెలుగుదేశం పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటామని శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం యొక్క ముగింపు ఫార్మ్‌ను మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి ఆధ్వర్యంలో సోమవారం లక్కవరపుకోటలో గల ఆమె స్వగృహం నుండి విశాఖపట్నం టిడిపి పార్టీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శృంగవరపుకోట మండల కేంద్రం నుండి గత ఏడాది డిసెంబర్ 2వ తేదీన ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం మే 19వ



తేదీన ముగించామని, ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సమస్యలను వినతి ప్రతాలను నింపి తమకు విన్నవించుకున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో ప్రధానంగా నిరుద్యోగ సమస్య, మహిళల భద్రత, ఇసుక మాఫియా, కుంటుపడిన అభివృద్ధి, నిధుల దుర్వినియోగం, దుర్భరమైన రోడ్లు, రాష్ట్ర రాజకీయాలు తదితర 10 ప్రధాన సమస్యలను ప్రజలు విన్నవించుకున్నట్లు ఆమె తెలిపారు. రానున్న 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్. కోట నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, జామి మండల పార్టీ మాజీ అధ్యక్షులు గనివాడ ఎర్నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అప్పలనాయుడు మాస్టర్, ఈశ్వరరావు, కృష్ణ, గోగాడ సత్యం మాస్టర్, నిరుజోగి అమ్మతల్లినాయుడు, కరెడ్ల శ్రీను, టీడీపీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ఆత్మకూరు మండలం యాలేరు గ్రామ రిటైర్డ్ టీచర్, మాజీ ఎంపిటిసి సంజన్న అనారోగ్యంతో కొన్ని నెలల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు

### రాజమండ్రి రూరల్ టిడిపి విస్తృత స్థాయి సమావేశం



రాజమండ్రి రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక, ఆటవిక పాలన సాగుతుందని మండిపడ్డారు. వైసిపి అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి: బొల్లినేని



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావుని కలిగిరిలోని క్యాంపు కార్యాలయంలో కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లిక మధు, మామిళ్ళపల్లి వెంకటరమణయ్య తమ అనుచరులతో కలిసి వారి పంచాయతీల ప్రస్తుత పార్టీ తీరుతెన్నులు, భవిష్యత్తులో అనుసరించాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అల్లిక మధు, వెంకట రమణయ్య ఆధ్వర్యంలో ఆయా పంచాయితీలలోని కొంతమంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి సమీప భవిష్యత్‌లో నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు వాగ్దానాలు

మాట తప్పను, మడ మ తిప్పను అంటూ ఎన్నికల ప్రచార సమయంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక ఆ మాటలే మర్చిపోయార నటంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా మధ్య నిషేధం విషయంలో సీఎం పూర్తిగా మాట తప్పారు. అధికారంలో వచ్చాక మూడు దశల్లో మధ్య నిషేధాన్ని అమలు చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఎక్కడ చూసినా మంచం ఏరులై పారే టట్టు చేస్తున్నారు. మధ్య నిషేధం విధిస్తానన్న తన మాటను తుంగలోకి తొక్కారు. ఆడపడుచుల శ్రేయస్సు కోసం మచ్చ నిషేధం విధిస్తానని పదేపదే జగన్ తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయించి అమ్ముతున్నార. మద్యం మార్కెట్లో ఎక్కడ చూసినా జే బ్రాండ్ సరుకే కనిపిస్తోంది. ఆ నాశరకం మందు తాగి అమాయకులు ఆరోగ్యాలు చెడగొటు ట కుంటున్నారు. జగన్ సీఎం అయ్యాక జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్ల ను రద్దు చేశారు. తన బినామీల చేత నాసిరకం మందు తయారు చేయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ రకంగా వేల కోట్ల రూపాయలు దండు కుంటు న్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలలో అమ్మే మద్యానికి లెక్క జమా ఉండదు. అమ్మకాలలో ఆదాయం ఎంత వస్తుందో తెలుస్తుందన్న భయంతో డిజిటల్ చెల్లింపులకు ఆస్కారం లేకుండా చేశారు. ఇలా దోచుకున్న సొమ్మంతా ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. జే బ్రాండ్ల మద్యంలో విషరసాయనాలు ఉన్నట్టు చెన్నైకి చెందిన ఎస్జీఎస్ ల్యాబ్ నిర్వహించిన పరీక్షల్లో తేలింది. అయినా జగన్ అవేమి పట్టించుకోకుండా తన ధన దాహానికి మహిళల తాలిబొట్లతో చె లగాటమాడుతున్నారు. మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులకు అనుమతి ఇవ్వకపోవడంతో నగదు లావాదేవీలు జగమే మాయ అన్నట్టుగా తయారయింది. ఇలా విక్రయించిన మద్యం ద్వారా వచ్చిన 28 వేల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్ మళ్ళించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తన ఎన్నికల మేనిఫెస్టో ఖురాన్ లాంటిదని అబద్ధాలు కుప్పలు తెప్పలుగాగా జగన్ ఎన్నికల ప్రచార సమయంలో చెప్పారు. అటువంటి జగన్ నవరత్నాలలో మద్య నిషేధం లోగోని తీసేసి ప్రజలను పచ్చిగా మోసం చేస్తున్నారు. మధ్య నిషేధం విధిస్తే ఇక తమ కాపురాలు చక్కబడతాయన్న ఆశతో వైసీపీకి ఓట్లు వేసి ఆడపడుచులు నిలువనా మోసపోయారు. మద్యపాన నిషేధం మాట మర్చిపోయి రాష్ట్రంలో 2,900 వందలు పైచిలుకు వైన్ షాపులకు అనుమతిలిచ్చి మద్యాన్ని ఏ రులాగా పారిస్తున్నారు. తన అనుచర గణంతో డిస్టర రీలు పెట్టిచ్చి పెద్ద ఎత్తున ఆర్థిక కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ డిస్టలీలు ఉండగా వాటిని పట్టించుకోకుండా జే బ్రాండ్ డిస్టలీలకు 21 వేల కోట్ల రూపాయలు చెల్లింపులు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో మంచం షాపులు అని తెరిపించి ఉపాధ్యాయుల చేత అమ్మకాలు జరిపించిన ఘనత సీఎం జగన్ కి దక్కుతుంది. మద్య నిషేధం పేరుతో నిలువునా మోసం చేసిన జగన్ నేడు వాకింగ్ స్టోర్స్, వైన్ షాపులు, బార్లు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలుగా మారుస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న ఆడపడుచులు మౌనంగా రోదిస్తున్నారు. వారంతా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తమ తడాఖా చూపించడానికి సమాయత్తమవుతున్నారు.

# సరికొత్త నాటకానికి తెరలేపిన సీఎం జగన్

జగన్ ముచ్చటగా మూడోసారి బందర్ పోర్ట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని, గతంలో అదేపోర్టు నిర్మాణాన్ని తప్పుపట్టిన వ్యక్తి, నేడు దాన్ని నిర్మిస్తున్నానంటూ కొత్త నాటకానికి తెరలేపాడని, దివంగత రాజశేఖర్ రెడ్డి 2006లో బందర్ పోర్టుని అమ్మేయ డానికి సిద్ధ పడి సంతకాలు చేశారని, దానిపై తాము ఆనాడు ఉద్యమించ డంతో, ఆయన దిగివచ్చారని, నాటి నుంచి బందర్ పోర్టుకి శంఖుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "రాజశేఖర్ రెడ్డి తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి హాయాంలో మరలా బందర్ పోర్ట్ నిర్మాణానికి ఉద్యమించడం జరిగింది. 2012లో దాదాపు 500రోజులు బందర్ పోర్టు కోసం ప్రజలు ఉద్యమించారు. ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్నపేర్నినాని ఒంటెలపై ఎక్కి ఊరేగుతూ, బందర్ పోర్టు నిర్మించక పోతే, ముక్కునేలకు రాస్తానని, రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రగల్భాలు పలికాడు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక, గతంలో కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో టెండర్ దక్కించుకున్న నవయుగసంస్థనే కొనసాగిస్తూ, డీపీఆర్ మొత్తం తయారు చేయించి, ఎన్విరాన్ మెంట్ విభాగం అనుమతులు సాధించారు. దాదాపు 23బెర్తులతో గ్రీన్ ఫీల్డ్ పోర్టుని నిర్మించాలని భావించారు. పోర్టు నిర్మాణం కోసం రైతులనుంచి భూములు సేకరించారు. ఎకరాకు కిరణ్ కుమార్ రెడ్డి రూ.9లక్షలు ఇస్తానంటే, చంద్రబాబు ఎకరాకు రూ.25లక్ష లిచ్చి భూములుసేకరించారు. బి.వో.టీ (బిల్ట్, ఆపరేట్, ట్రాన్స్ఫర్) విధానంలో రాష్ట్రప్రభుత్వం మంచి రూపాయి ఖర్చు లేకుండా పోర్టు నిర్మాణపనులు ప్రారంభించారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులతోపాటు, బందర్ పోర్ట్ నిర్మాణపనులు సమాంతరంగా జరిగేలాచేశారు. జగన్ రెడ్డి వచ్చాక బి.వో.టీ విధానంరద్దుచేసి, బందర్ పోర్టు నిర్మాణపనులు నిలిపివేయించాడు. తాము ఉద్యమాలుచేసి సాధించుకున్న పోర్టు నిర్మాణపనుల్ని పూర్తిగా విస్మరించాడు. పవర్ పర్చేజ్ కార్పొరేషన్ నుంచి రుణంతీసుకోవడానికి, కమీషన్లకోసమే జగన్ రెడ్డి నేడు బందర్ పోర్ట్ నిర్మాణానికి ఉత్తుత్తి శంఖు స్థాపన చేశాడు. బందర్ పోర్టు నిర్మాణానికి ఎంత అవసరమైతే అంతేభూమి తీసుకుంటుందని టీడీపీప్రభుత్వం చెబితే, దానిపై ప్రజల్లో విషబీజాలునాటి, చంద్రబాబు ఎక్కువభూమి తీసుకున్నా డని దుష్ప్రచారంచేశారు. నేడు జగన్ రెడ్డి 1800ఎకరాల్లో కడతాను అంటున్న పోర్ట్ మైనర్ పోర్టు మాత్రమే. దానివల్ల రాష్ట్రానికి ఎలాంటిఉపయోగం ఉండదు. ఫిషింగ్ హార్బర్ కుఎక్కువ, పోర్టుకి తక్కువా అయిన పోర్టుతో ఎలాంటిఉపయోగం ఉంటుందో ముఖ్యమం త్రీ చెప్పాలి. పాతడీ.పీ.ఆర్ మార్పించి, కొత్త డీ.పీ.ఆర్ తయారు చేయించారు. పవర్ పర్చేజ్ కార్పొరేషన్ నుంచి రుణంతీసుకోవడానికే జగన్ రెడ్డి ఉత్తుత్తి శంఖుస్థాపనచేశాడు తప్ప, నిజంగా పోర్టు నిర్మించ డానికి కాదు. రాష్ట్రంలోని పోర్టులను, వాటికి సంబంధించిన కార్పోరేష న్లను మారిటైమ్ బోర్డ్ కింద పెట్టారు. దానికో గోల్ మాల్ వ్యక్తిని ఛైర్మన్ గా నియమించారు. కేవలం కమీషన్లకోసమే నేడు జగన్ బందర్ పోర్టు జపంమొదలెట్టాడు. రెడ్డొచ్చి మొదలాయే అన్నట్టుగా రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, జగన్ రెడ్డి బందర్ పోర్ట్ నిర్మాణానికి శంఖు స్థాపనచేశారు. గతంలో జగన్ రెడ్డి మైటాస్ సంస్థను బ్లాక్ మెయిల్ చేసి, రూ.400 కోట్లు కొట్టేశాడు. పేర్నినాని పదవులకోసం కక్కుర్తిపడి బందర్ పోర్ట్ ని తనస్వార్థానికి వాడుకుంది నిజంకాదా? విప్ పదవికోసం బందర్ పోర్టుని అమ్మేసింది నిజంకాదా? ఇలాంటి దొంగలంతా పోర్టు కడతారా? డీ.పీ.ఆర్ బయటపెడితే ప్రజలకు పోర్టునిర్మాణంలోని వాస్తవాలు తెలుస్తా యి. పోర్టులోకి నౌక రావాలంటే ఎంతలోతు డ్రెడ్జింగ్ చేయాలి. తక్కువలో తక్కువగా 15, 16 మీటర్ల లోతుతవ్వాలి. ఒక మీటర్‌కి 800మీటర్ల డ్రెడ్జింగ్ చేయాలి. గతంలో బ్రేక్ వాటర్ కింద విస్తీర్ణం 2.5కిలో మీటర్లు ఉంటే, నేడుదాన్ని కేవలం 1.05కిలోమీటర్లకే పరిమితం చేశారు. దానిలోకి పెద్దపెద్ద నౌకలువస్తాయా? అట్టబొమ్మలు తీసుకొచ్చి పెడతారా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. పోర్టు నిర్మాణంలో అనుభవంలేని సంస్థకు పనులు అప్పగించడం పోర్టు పూర్తి చేయడాని కేనా? నిర్మాణపనుల్ని అప్పగించిన మెగాసంస్థకు పోర్టులు నిర్మించిన అనుభవంలేదు. కేవలం కమీషన్లకోసమే ముఖ్యమంత్రి బందర్ పోర్టు జపంమొదలెట్టారు. రాజశేఖర్ రెడ్డిహాయాంలో 6,220 ఎకరాల్లో నిర్మిస్తామంటే, కిరణ్ కుమార్ రెడ్డి వచ్చాక 5,400ఎకరాల్లో అన్నారు. అంత విస్తీర్ణం ఇప్పుడు జగన్ వచ్చాక కేవలం 1800 ఎకరాలకే పరిమితం కావడం ఏమిటి? భావన పాడు, మచిలీపట్నం, గంగవరం పోర్టుల్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మించేది టీడీ పీ ప్రభుత్వమే. అందులో ఎలాంటి సందేహంలేదని స్పష్టంచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు కట్టి మత్స్యకారుల్ని ఉద్ధరించానన్నట్టు జగన్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. పడవలు, వలలు, డీజిల్ రాయితీ, కోల్డ్ స్టోరేజ్ లు లేకుండా మత్స్యకారులు ఎలా బాగుపడతారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. తాను నిర్మిస్తాను అంటున్న ఫిషింగ్ హార్బర్లతో ఎందరు మత్స్యకారులు జీవితాలు బాగుపడతా యో జగన్ చెప్పాలి. డీజిల్ ధర ఎంతఉంటే, జగన్ ఎంతరాయితీ ఇస్తు న్నాడు? పేదలకు ఇచ్చే ఇంటిపట్టాలు, ఇంటిస్థలాలు ఎందుకుపనికిరావని సుప్రీంకోర్టు చెప్పలేదా? పేదలకు రూ.5లక్షల విలువైన ఇంటిపట్టాలిస్తున్నానని జగన్ రెడ్డి చెప్పడం ముమ్మాటికీ వారిని వంచించడమే. సెంటు రూ.5లక్షల విలువైన పేదలకు ఎక్కడ ఎన్నిసెంట్ల ఇళ్లస్థలాలు ఇచ్చాడో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. శ్మశానాలపక్కన, ముంపుప్రాంతాల్లో పేదలకు ఇచ్చిన సెంటుస్థలం రూ.5 లక్షల విలువ చేస్తుందా? రాజధానిలో సెంటు రూ.5లక్షలుంటే, రాష్ట్రమంతా అదేధర ఉం టుందా? ఎక్కడోఉన్న పేదలకు రాజధానిలో ఇళ్లపట్టాలిసానంటున్న జగన్ రెడ్డికి అదేప్రాంతంలోని పేదలు ఎందుకు కనిపించరు? ఎక్కడో 15, 20కిలోమీటర్ల దూరంలోఉండేవారికి రాజధానిలో సెంటు పట్టాలిస్తే, వారు అక్కడ ఎలా నివాసముంటారు? ఎలాంటి వసతులు, సౌకర్యాలు లేనిచోటనివాసముండి వారి జీవనంఎలాకొనసాగించాలి? చేతివృత్తులు, కులవృత్తులవారి జీవితాల్ని 4ఏళ్లలో నిర్వీర్యంచేశాడు. స్వర్ణకారులకు విద్యుత్ రాయితీ ఇవ్వాలన్న ప్రతిపాదన టీడీపీ ప్రభుత్వంలో పెట్టిందే. తీరప్రాంతంలోని భూములన్నీ ఎస్.ఈ. జెడ్ కింద ఉంటే, వాటిని తిరిగిరైతులకు ఎలాఇస్తారో ముఖ్యమంత్రి చెప్పాలి. నాటకాలు, కల్లబొల్లి మాటలుకాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలకు దగ్గరగా జగన్ రెడ్డి మాట్లాడాలి." అని రవీంద్ర సూచించారు.



మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఎన్నడూ లేని విధంగా దళితులపై దాడులు పెరిగాయి. అలాగే అత్యాచారాలు పెరిగాయి. దళితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు పెట్టి వేధిస్తున్నారు. అన్ని సంఘాలు ఏకమై జగన్‌ను గద్దె దించాలి. - వర్ల రామయ్య

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



తెలుగువారి ఆత్మగౌరవానికి దివంగత ఎన్టీఆర్ ప్రతీకగా నిలిచిపోయారని టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరులో మహానుభావుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాసిమ్ సునీల్ కుమార్, కురుగొండ్ల రామక్రిష్ణ, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాలెపాటి సుబ్బా నాయుడు, కొమ్మి లక్ష్మి నాయుడు, కంభం విజయరామి రెడ్డి, తాళ్ళపాక అనురాధ పాల్గొన్నారు.

## కందుల కోలుకోవాలని ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలోని శివాలయంలో స్థానిక టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు. ఎర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామ సమీపంలో కారు రోడ్డు ప్రమాదంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల గాయపడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని టీడీపీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## ఎమ్మెల్యే జోగారావుపై చర్యలు తీసుకోవాలి



పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుపై తగు చర్యలు తీసుకోవాలని సాలూరు మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్ పి భంజ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను తగలబెట్టడంపై సాలూరులో పట్టణ పోలీసు స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గున్నారు.

## రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ ఏర్పాటు

తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బిసి విభాగం సర్వసభ్య సమావేశం మదనపల్లెలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున బీసీ నాయకులు నాయకులు పాల్గొన్నారు. ఇంచార్జ్ దమ్మలపాటి రమేష్ మరియు రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ అన్నమయ్య జిల్లా బెస్త సాధికార కమిటీ సభ్యులు 14 మంది ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజా, రాష్ట్ర కార్యదర్శి పర్వాఖ్ తాజ్, తులసీదర్ నాయుడు, సిద్ధప్ప నీలకంఠ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెద్ద డ్రామా కంపెనీ నడుస్తోంది



తల్లిదండ్రులను దైవంలా కొలిచే వేదభూమి మనదేశం... అటువంటి ఈ వేదభూమిలో తులసి వనంలో గంజాయి మొక్కలా జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి పుట్టుకొచ్చారు. పున్నామి నరకాల నుంచి పుత్రులు గట్టెక్కిస్తారనేది మన నమ్మకం. ఆ నమ్మకంపై అడ్డంగా గొడ్డలిపోటు వేసేశారు జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి. తల్లిదండ్రులను దైవంగా కాకుండా వారిని పావులు వాడకుంటు న్నారు. వైఎస్ శవాన్ని సానుభూతి కోసం జగన్‌రెడ్డి వాడుకుంటే, బతికుండగానే తల్లిని అడ్డుపెట్టుకుని అరెస్టు కాకుండా వాడుకుంటున్నాడు అవినాష్ రెడ్డి. ఇటువంటి సంకుచిత బుద్ధి కలిగిన పుత్రుడు కలిగినందుకు వైఎస్ ఆత్మఎంత క్షోభిస్తోందో... లేని అనారోగ్యంతో ఆసుపత్రి పాల్జేసిన కొడుకు అవినాష్ రెడ్డిని చూసి ఆ తల్లి ఎంత దు:ఖిస్తోందో..? కదా... అసలు ఇదంతా దేని కోసం? తమను తాము సచ్ఛీలుడిగా నిరూపించుకోవడం కోసమే కాదా? నిజంగా బాబాయి వివేకానందరెడ్డి హత్యతో జగన్ రెడ్డికి, అవినాష్ రెడ్డికి సంబంధం లేకపోతే సీబీఐ వారికి సహకరించి అసలు దోషులకు శిక్షపడేలా చూడచ్చొ కదా? న్యాయం కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న చెల్లి సునీతారెడ్డికి న్యాయం చేయొచ్చు కదా? అలా కాకుండా సీబీఐ అంటనే అల్లంత దూరానికి పారిపోతున్నారంటే ఈ హత్య వెనుక ఉన్న అసలు దోషులు మీరెనన్న సంగతి ప్రపంచానికి చెప్పకనే చెబుతున్నారు. వివేకా హత్యకేసు టీవీ సీరియల్?గా సాగతోందనే విషయం రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి అర్థమౌతుంది. అవినాష్ ను అరెస్టు చేయడానికి సిద్ధమైన సీబీఐ అధికారులకు రాష్ట్ర పోలీసులు సహకరించకపోవడం, అవినాష్ అనుచరులు మీడియాపై దాడి చేయడం, నిందితుల అరెస్టును ప్రభుత్వం అడ్డుకోవడం, సీబీఐ విచారణకు పిలిస్తే గుండెపోటు డ్రామాలు ఆడటం లాంటి ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో వైసీపీ పెద్ద డ్రామా కంపెనీని నడుపుతున్నట్లుగా ఉంది. అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా అడ్డుపడటం వెనకున్న రహస్యం ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలి.

## పార్టీ ఫిరాయించన పోతుల సునీత మోసకారి : సజ్జా



వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత టీడీపీ నుండి పొందిన లబ్ధిని మర్చిపోయి మాట్లాడటం అంటే తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టటమే అవుతుందని చీరాల నియోజకవర్గ టీడీపీ నాయకుడు సజ్జా వెంకటేశ్వరరావు అన్నారు. సునీతకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రెండు దఫాలు ఎమ్మెల్యే సీటు ఇచ్చి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సునీత సామాజిక వర్గం చీరాల ప్రాంతంలో లేకపోయినప్పటికీ కేవలం చేనేత అన్న ఒకే ఒక్క కారణంతో ఆమెకు చీరాలలో పోటీ చేసేందుకు సీటు తో పాటు ఎన్నికలకు అవసరమైన డబ్బు ఇచ్చినప్పటికీ ఆమె గెలవలేక పోయారని ఆయన చెప్పారు. ఓడిపోయినా వదిలేయకుండా చంద్రబాబు ఆమెకు ఎమ్మెల్సీ పదవి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి రాజకీయంగా ఎదిగేందుకు బాట చూపారని ఆయన వివరించారు. చంద్రబాబు తొలిసారి ఎమ్మెల్సీ సీటు ఇచ్చినప్పుడు నామినేషన్‌కు వెళ్లేందుకు సునీతకు కార్లు పెట్టుకునే స్థోమత లేక తనను అడిగితే 30కార్లు తాను సొంత ఖర్చులతో ఏర్పాటు చేశానని సజ్జా వెల్లడించారు. చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ ఎన్నో అవకాశాలు ఇస్తే కష్టకాలంలో ఆయనకు, పార్టీకి అండగా ఉండకుండా పార్టీ ఫిరాయించిన సునీత మోసకారి అని సజ్జా ధ్వజమెత్తారు. ఇప్పుడు తగుదునమ్మా అంటూ చంద్రబాబు, లోకేష్‌లపై నోరు పారేసుకుంటున్న సునీత గతంలోకి ఒకసారి తొంగి చూడాలని ఆయన హితవు పలికారు. ఇంకోసారి వారిపై విమర్శలకు దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు ఏర్పాటు



అవనిగడ్డ నియోజకవర్గంలో మండలి బుద్ధప్రసాద్ సారథ్యంలో తాడికొండ చిన్న ఫ్రెండ్ సర్కిల్ ఆర్థిక సహాయంతో గ్రామస్థులు, యువత మరియు ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రూ. 35 వేలతో 10 సిమెంట్ బల్లలను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ బల్లలను కరకట్టపై విజయవాడ రోడ్డు, అవనిగడ్డ రోడ్డు, కొడాలి రోడ్, నిమ్మగడ్డలో, శ్రీకాకుళం పవర్ సబ్ స్టేషన్ మరియు ఇరిగేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్న మాట్లాడుతూ నా మిత్రబృందం సహకారంతో గతంలో శ్రీకాకుళం గ్రామం, పరిసర ప్రాంతాల్లో కొన్ని సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగింది.

## పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో కుట్ర



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజధానికి ప్రజలను దూరం చేశాడని అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలియజేశారు.

అలాగే ఇప్పుడు కొత్తగా పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో కుట్ర రాజకీయాలకు తెర లేపారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. దేనికి పనికిరాని కాగితంతో సమానమైన పట్టాలను పేదలకు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాజధానిలో ఐదు శాతం భూమిని పేదల నివాసానికి కేటాయించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలియజేశారు.

జగన్మోహన్ రెడ్డికి పేద ప్రజల మీద అభిమానం ఉంటే చంద్రబాబు గతంలో కట్టించిన ఐదువేల ఇళ్లను నాలుగేళ్లగా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

జాతీయం
చైతన్యరథం
https://www.telugudesam.org/



నోట్ల మార్పిడితో నల్లధనం దాచుకోనేవారికి రెడ్ కార్పెట్ వేసినట్లే... సామాన్యుల దగ్గర ఈ నోట్లు లేవు. రోజువారి అవసరాలకు ఈ నోట్లు ఉపయోగించారు. మరి ఎవరి దగ్గర ఉన్నాయి. బ్లాక్‌మనీ దామకోనే వారికే ఈ నోట్లు బాగా ఉపయోగపడ్డాయి. ఇప్పటికైన రద్దు చేశారు సంతోషం. - చిదంబరం

# 'పుల్వామా' మృతదేహాలపైనే ఎన్నికలు

దాడిపై దర్యాప్తు లేదు

గోవా సీఎం అవినీతిపై ఫిర్యాదు చేస్తే నన్ను తప్పించారు

అదానీపై రాహుల్ ప్రశ్నలకు జవాబేదీ?

మళ్లీ విరుచుకుపడిన సత్యపాల్ మాలిక్

2019 లోక్‌సభ ఎన్నికలు మన సైనికుల మృతదేహాలపైనే జరిగాయి: సత్యపాల్ మాలిక్



పుల్వామా ఉగ్రదాడి అంశంపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆదివారం మరోసారి కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీకి దాడి గురించి తెలియజేశానని, అయితే అతను తనను మౌనంగా ఉండమని చెప్పారని మాలిక్ తెలిపారు. 'ఎన్నికలు (లోక్‌సభ 2019) పుల్వామాలో మరణించిన మన సైనికుల మృతదేహాలపైనే జరిగాయి. పుల్వామా దాడులపై ఎటువంటి విచారణ జరగలేదు. విచారణ జరిగితే అప్పటి హోంమంత్రి (రాజ్‌నాథ్ సింగ్) రాజీనామా చేయాల్సి ఉంటుంది. చాలామంది అధికారులు జైలుకెళ్లి ఉండేవారు. పెద్ద వివాదాలు జరిగే'వని రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలోని బన్సూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాలిక్ అన్నారు. రాష్ట్రాన్ని లడఖ్, జమ్మూ కశ్మీర్‌లుగా రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడానికి ముందు తాను గవర్నర్‌గా ఉన్న జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన సమస్యల గురించి మాలిక్ గళం విప్పారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుల్వామా దాడి 2019 ఫిబ్రవరి 14న జరిగినప్పుడు ప్రధాని జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్‌లో కాల్పుల్లో ఉన్నారని అన్నారు. అప్పుడాయన అక్కడి నుండి బయటకు రాగానే నాకు (ఆయన నుంచి) కాల్ వచ్చిందని. మన సైనికులు చనిపోయారని, మన తప్పిదం వల్లే వారు చనిపోయారని చెప్పానని పేర్కొన్నారు. ఆయన నన్ను మౌనంగా ఉండమని చెప్పారని మాలిక్ అన్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 మధ్యకాలంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలో బీమా పథకానికి సంబంధించిన ఫైళ్లను క్లియర్ చేసేందుకు రూ. 300 కోట్లు లంచంగా ఆఫర్ చేశారన్న ఆరోపణలపై మాలిక్‌ను సీబీఐ ఇటీవల ప్రశ్నించింది.

అదానీ విషయంలోనూ ప్రధాని నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డారు. అదానీ కేవలం మూడేళ్లలో చాలా సంపదను సృష్టించారని మాలిక్ అన్నారు. అదానీకి రూ.20 వేల కోట్లు వచ్చిందని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ పార్లమెంటులో చెప్పారని, అది ఎక్కడి నుంచి వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారని ఆయన అన్నారు. ప్రధాని సమాధానం చెప్పలేకపోయారని, రాహుల& రెండు రెండు రోజులు మాట్లాడారని, కానీ సమాధానం లేనందున ఒక్కదానికి సమాధానం ఇవ్వలేకపోయారని మాలిక్ అన్నారు. 'వారు తమ ముఖ్యమంత్రుల నుంచి దోచుకుని అదానీకి ఇస్తారు. అతను వ్యాపారం చేస్తాడు.

అది నా డబ్బు అని అతను ఖచ్చితంగా అనుకుంటున్నాడు' అని మాలిక్ అన్నారు. 'నేను గోవాలో ఉన్నాను. అక్కడి ముఖ్యమంత్రి అవినీతిపై ప్రధానికి ఫిర్యాదు చేశాను. ఫలితంగా నన్ను గవర్నర్‌గా తొలగించా'రని మాలిక్ అన్నారు.

## ప్రతిపక్ష సభ్యుడిని అందుకే ఇబ్బందులు : జయంత్ పాటిల్

తాను ప్రతిపక్ష సభ్యుడిని కాబట్టే ఇబ్బందులెదుర్కోవలసి వస్తోందని ఎన్‌సీపీ నేత జయంత్ పాటిల్ అన్నారు. మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోమవారం విచారణకు పిలిచిన మహారాష్ట్ర నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షుడు జయంత్ పాటిల్ తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. తాను ఇడి విచారణకు వెళ్తున్నానని. పార్టీ కార్యకర్తలు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని ఆయన కోరారు. ప్రతిపక్షంలో భాగమైనందుకు ఇలాంటి బాధలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తాను గతంలో ఎన్నడూ ఐఎల్‌ఎఫ్‌ఎస్ పేరు వినలేదని. కానీ ఇడి అధికారులు తనను వారి ముందు హాజరుకావాలని పిలిచారని, అందువల్ల వారి సందేహాలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని ఆయన సోమవారం అన్నారు.

## పరువు నష్టం దావాపై బీబీసీకి సమన్లు

తాము రూపొందించిన డాక్యుమెంటరీ దేశ ప్రతిష్టను కించపరిచేలా ఉందని పేర్కొంటూ దాఖలైన పరువు నష్టం దావాపై బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు సోమవారం జారీచేసింది. 2002 గుజరాత్ అల్లర్లకు సంబంధించిన రెండు భాగాల డాక్యుమెంటరీ భారత్, దాని న్యాయవ్యవస్థ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టను కించపరిచేలా ఉందని ఆరోపిస్తూ, లైవ్ లా నివేదించిన బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీకి ఢిల్లీ హైకోర్టు సోమవారం సమన్లు జారీచేసింది. గుజరాత్‌కు చెందిన జస్టిస్ ఆన్ ట్రయల్ అనే ప్రభుత్వేతర సంస్థ ఈ కేసును దాఖలు చేసింది. జస్టిస్ సచిన్ దత్తా సెప్టెంబర్‌లో విచారణకు లిస్ట్ చేశారు. బిబిసి డాక్యుమెంటరీ మొదటి భాగం, ఇండియా: ది మోదీ క్వశ్చన్‌ని జనవరి 17న విడుదల చేసింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ 'నేరుగా శిక్షించబడని వాతావరణానికి' కారణమని ఆరోపించింది. 2002 అల్లర్లకు సంబంధించి జోక్యం చేసుకోవద్దని సీనియర్ పోలీసు అధికారులను మోదీ ఆదేశించారని మొదటి భాగంలో ఉంది. అల్లర్లలో 1,000 మందికి పైగా మరణించారు, వారిలో ఎక్కువ మంది ముస్లింలు.

## తంజావూరులో మద్యం సేవించి ఇద్దరు మృతి

తంజావూరులోని తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్) అవుట్‌లెట్ సమీపంలో లైసెన్స్ పొందిన బార్‌లో మద్యం సేవించి ఇద్దరు వ్యక్తులు మరణించారు. తంజావూరు కలెక్టర్ దినేష్ పొన్‌రాజ్ ఆలివర్ విలేకరులతో మాట్లాడుతూ సైనైడ్ విషప్రయోగం జరిగిందనే అనుమానం ఉందన్నారు. విల్లుపురం, చెంగల్‌పట్టు జిల్లాల్లో జరిగిన రెండు నకిలీ మద్యం దుర్ఘటనల్లో పలువురు మృతి చెందిన నేపథ్యంలో తాజా మరణాలు చోటుచేసుకున్నాయి. ఆలివర్ మాట్లాడుతూ, వారు సేవించిన మద్యంలో మిథైల్ ఆల్కహాల్ జాడలు లేవని విస్సెరా నివేదిక వెల్లడించిందని, అయితే సైనైడ్ కలిసినట్లు అనుమానాలున్నాయని చెప్పారు.

## నార్కోకు మేం రెడీ... బ్రిజ్ భూషణ్ మాటేమిటి?

రెజ్లర్ల ప్రశ్న



డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిపై రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణల్లో నిజానిజాలు తెలుసుకునేందుకు నార్కో-విశ్లేషణ పరీక్ష చేయించుకోవాలన్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సవాలును ఒలింపిక్ కాంస్య పతక విజేత బజరంగ్ పునియా సోమవారం స్వీకరించారు. తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి నార్కో అనాలిసిస్ లేదా పాలిగ్రాఫ్ పరీక్షకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ ఆదివారం ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు. 'నేను నార్కో టెస్ట్, పాలిగ్రాఫ్ టెస్ట్ లేదా లై డిటెక్టర్ టెస్ట్ చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ నా షరతు ఏమిటంటే వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కూడా ఈ పరీక్షలు చేయించుకోవాలి. రెజ్లర్లు ఇద్దరూ దీనిని చేయించుకోవడానికి అంగీకరిస్తే, ప్రెస్ కాన్ఫరెన్స్‌ని పిలిచి ప్రకటన చేయండి. నేను పరీక్షకు సిద్ధంగా ఉన్నానని వారికి వాగ్దానం చేస్తున్నాను" అని హిందీలో పోస్ట్ చేశారు. దీనిపై బజరంగ్ స్పందిస్తూ 'మేము నార్కో టెస్ట్‌ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే అతను (బ్రిజ్ భూషణ్) కూడా సుప్రీంకోర్టు పర్యవేక్షణ, జాతీయ టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారంతో టెస్ట్‌ని ఎదుర్కోవాలని కోరుకుంటున్నా'మని చెప్పారు. ఇన్నాళ్లుగా తమకు ఎలాంటి అన్యాయం జరిగిందో యావత్ దేశం తెలుసుకోవాలని వినేశ్ అన్నారు.

## సత్యేందర్ జైన్‌కు సఫ్దర్‌జంగ్‌లో వైద్య పరీక్ష

మనీలాండరింగ్ కేసులో అరెస్టయి తీహార్ జైల్లో ఉన్న ఆప్ నాయకుడు, ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌ను సోమవారం ఇక్కడి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో వెన్నెముక సమస్యతో వైద్యులు పరీక్షించారని ఒక అధికారి తెలిపారు.గత ఏడాది మనీలాండరింగ్ కేసులో అరెస్టయినప్పటి నుంచి ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్న జైన్‌ను శనివారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అతను రెండో అభిప్రాయం కోరుకున్నందున సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సీనియర్ జైలు అధికారి తెలిపారు. .మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జైన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2022 మే 31న అరెస్టు చేసింది. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ కూడా బీజేపీని లక్ష్యంగా చేసుకుని జైన్‌ను చంపాలనుకుంటున్నారని ఆరోపించారు.

## రూ.2000 నోట్లతో రూ.4 లక్షల పన్ను చెల్లింపు

రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన నేపథ్యంలో కొందరు తమ దగ్గరున్న నోట్లను వదిలించుకునే ప్రయత్నాలను మొదలుపెట్టారు. ఈ క్రమంలో గుజరాత్‌లోని సూరత్ జిల్లాకు చెందిన ఓ బస్సు యజమాని ఏకంగా తన వాహనంపై ఉన్న రూ.6 లక్షల పన్నులో రూ.4 లక్షలను రూ.2వేల నోట్లతో కట్టారు. కొంతకాలం క్రితం.. ఆర్‌టీఏ తనిఖీల సమయంలో రాజ్‌కోట్‌కు చెందిన బస్సుపై ఒక ఏడాదికి సంబంధించిన పన్ను బకాయి ఉందని అధికారులు గుర్తించారు. దీంతో బస్సును ఆర్‌టీఏ కార్యాలయానికి తీసుకొచ్చి షెడ్‌లో ఉంచారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

బఖ్‌మత్‌లో ఓడిపోలేదు... మా పోరాటం సాగుతంది. "మా ప్రజలను వారి మానాన వారిని వదిలేయలేం కదా.. అక్కడ ఏం జరుగుతుందో నాకు స్పష్టంగా తెలుసు. కానీ మా పోరాట యోధులతో చర్చించే సాంకేతిక విషయాలను మీతో పంచుకోలేను". - జెలెన్‌స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు



# బఖ్ముట్ కోసం ఆపసోపాలు

**తమ నియంత్రణలో ఉందన్న రష్యా**

**ఒట్టిదే పోరు కొనసాగుతోంది: ఉక్రెయిన్**

**ఉక్రెయిన్‌కు సాయంలో వెనకడుగు లేదు: మిత్రదేశాలు**

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభమై దాదాపు 15 నెలలైనప్పటికీ ఒక చిన్న నగరాన్ని ఆక్రమించుకునేందుకు రష్యా ఎందుకింత ఆపసోపాలు పడుతోంది. 70 వేల జనాభా కలిగి ఉక్రెయిన్‌కు తూర్పున గల చిన్న పట్టణం బఖ్ముట్ రష్యాకు ధారాదత్తం కాకుండా ఉక్రెయిన్ పోరాడడంలో న్యాయముంటుంది కానీ, బఖ్ముట్‌పై రష్యాకెందుకంత ఆసక్తి లేక పట్టుదల అనేది అందరినీ వేధించే ప్రశ్న. ఈ పట్టణాన్ని వదులుకోవడం అంటే తన సార్వభౌమాధికారాన్ని వదులుకోవడమేనని ఉక్రెయిన్ భావించడంలో తప్పులేదు. ఎందుకంటే తమ భూభాగాన్ని వదులుకునేందుకు ఏ దేశమూ అంగీకరించదు. కానీ, రష్యాకీ పట్టణంపై ఎందుకు పట్టుదల అనేది మాత్రం అంతుపట్టడం లేదు. ఉక్రెయిన్ యొక్క తూర్పు దొనేత్సక్ ప్రాంతంలో, వేసవిలో తూర్పు నగరాలైన సెవెరోడోనెట్స్క్ లైసిచాన్స్క్‌లను స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి రష్యా తన మొదటి ప్రధాన యుద్ధభూమి విజయాన్ని



సాధించడానికి ప్రయత్నిస్తుండగా, ప్రస్తుతం బఖ్ముట్ విషయంలో మాత్రం రెండు అడుగులు ముందుకు, నాలుగడుగులు వెనక్కి అన్నట్టుగా ఉంది రష్యా పరిస్థితి. బఖ్ముట్ పూర్తిగా తమ నియంత్రణలోకి వచ్చిందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకపక్క ప్రకటిస్తుండగా, అంతా ఒట్టిదేనని, బఖ్ముట్ ధ్వంసం మాత్రమే అయిందని, యుద్ధం కొనసాగుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ  చెబుతున్నారు. ఏదైమైనా గత సెప్టెంబర్‌తో ఉక్రెయిన్ లొంగిపోక తప్పదని భావించిన పుతిన్‌కు గత తొమ్మిది నెలలుగా ఒక్క చిన్న పట్టణాన్ని స్వాధీనం చేసుకోవడంలో కలుగుతున్న అడ్డంకులు, ఎదురుదెబ్బలు మింగుడుపడడం లేదు. బఖ్ముట్ కోసం రష్యన్ దళాలు పెద్ద యెత్తున ప్రాణనష్టం కూడా చూడవలసి వచ్చింది. బఖ్ముట్  ఆక్రమణపై పుతిన్ కలలు, అంచనాలు పూర్తిగా తల్లకిందులయ్యాయనే చెప్పుకోవచ్చు. కాగా, ప్రస్తుతం జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జి-7 దేశాధినేతల సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ పాల్గొనడం ఒక విశేషం. అందువల్ల బఖ్ముట్‌పై ఫలితంతో సంబంధం లేకుండా ఉక్రెయిన్‌కు అవసరమైన వైమానిక శిక్షణ ఇస్తామని బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ హామీ ఇచ్చారు. అలాగే ఉక్రెయిన్‌కు అవసరమైన సైనిక, ఆర్థిక సహాయాలకు కూడా జి-7నేతలు హామీ ఇచ్చారు. క్రైవ్‌కు బఖ్ముత్ 'వ్యూహాత్మక ప్రాముఖ్యం లేనదైనప్పనప్పటికీ సాధ్యమైనంతకాలం ఆ ప్రాంతంలో రష్యన్ దళాలను నిలువరించడమే తమ లక్ష్యమని ఉక్రేనియన్ ప్రతినిధి బృందానికి అధిపతైన యెహెూర్ చెర్నీవ్ చెప్పారు. బఖ్ముత్ ఉప్పు, మైనింగ్ పరిశ్రమ, నాన్-ఫెర్రస్ మెటల్ ప్లాంట్ నిలయంగా ఉంది. ఇది బఖ్ముతోవ్కా నది నుండి దాని పేరును తీసుకున్నప్పటికీ, సోవియట్ కాలంలో ఇది ఆర్టియోమోవ్స్క్ పేరు మార్చబడింది, ఇది ఉక్రెయిన్ డీకమ్యూనైజేషన్' ప్రయత్నంలో భాగంగా దాని అసలు పేరు పునరుద్ధరించినప్పుడు 2016 వరకు నిలిచిపోయింది.

## ఆర్మీ చీఫ్‌తో సమస్య లేదు: ఇమ్రాన్



ఎన్నికలకు ముందు తన పిటిఐ పార్టీని అణచివేయాలని ప్రభుత్వం, సైన్యం భావిస్తున్నాయని పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఆర్మీ చీఫ్‌తో తనకెటువంటి సమస్యా లేదని చెప్పారు. అయితే ఆయనే తాను తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించే యోచనలో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఆయనతో తనకేమీ సమస్యలేదని, తనతోనే ఆయనకేదో సమస్య ఉన్నట్టుగా ఉందని అన్నారు. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ మద్దతుదారులను నియంత్రేందుకు ఆర్మీ చట్టాన్ని పౌరప్రభుత్వం ప్రయోగించాలనే నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు.ఉపయోగిస్తుందని చెప్పారు. తన పార్టీకి చెందిన 7,500 మంది నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారని ఆరోపించారు. తనను మళ్లీ అరెస్టు చేసినట్లయితే శాంతియుతంగా ఉండాలని ఖాన్ తన మద్దతుదారులను కోరారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిపక్ష కార్యకర్తలు, నాయకులపై అణచివేసేందుకు హింసాత్మక సందర్భాలను ఉపయోగిస్తోందని అన్నారు. తనపై ఇప్పటికి దాదాపు 150 కేసులు నమోదు చేశారని, తనను మళ్లీ ఎప్పుడైనా అరెస్టు చేయవచ్చుననే అనుమానాన్ని ఆయన వ్యక్తంచేశారు. గత వారం, నిరసనల సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వ ఆస్తులు మరియు సైనిక స్థావరాలపై దాడి చేసిన అల్లర్లు మరియు వారి మద్దతుదారులను ఆర్మీ చట్టం ప్రకారం విచారిస్తామని ఆ దేశ పౌర మరియు సైనిక నాయకులు గత వారం చెప్పారు.

## బహిష్కృత రష్యన్లపై విషప్రయోగం?

## జర్మన్ పోలీసుల విచారణ

క్రెమ్లిన్ విమర్శకులు, దేశ బహిష్కృతులపై రష్యన్ గూడచర్య సంస్థ విషప్రయోగాలకు పాల్పడిందనే అనుమానాలపై జర్మన్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇటీవల బెర్లిన్‌లో జరిగిన ఒక సమావేశానికి హాజరైన ఇద్దరు బహిష్కృతులు అనారోగ్యం పాలుకావడంతో వారిపై రష్యన్ ఎఫ్ఎస్‌బి విషప్రయోగానికి పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అందుకు వారందిన వివరాలు కూడా ధ్రువీకరిస్తున్నాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో బెర్లిన్‌లో జరిగిన ఒక సమావేశానికి హాజరైన ఇద్దరు రష్యన్ అసమ్మతివాదులు అనారోగ్యంతో బాధపడుతున్నారని రష్యన్ పరిశోధనాత్మక మీడియా అవుట్‌లెట్ ఏజెంట్‌స్ట్వో నివేదించింది. సమావేశాన్ని క్రెమ్లిన్ విమర్శకుడు, బహిష్కృత ఒలిగార్చ్ మిఖాయిల్ ఖోడోర్కోవ్స్కీ నిర్వహించారు. ఈ కేసును పరిశీలిస్తున్నట్లు బెర్లిన్ పోలీసు అధికారులు వార్తా సంస్థలకు తెలిపారు.

# మోదీకి ఫిజీ అత్యున్నత గౌరవ పురస్కారం



రెండు పసిఫిక్ ద్వీప దేశాల్లో నివాసం లేని వ్యక్తికి అరుదైన గుర్తింపుగా పపువా న్యూ గినియా, ఫిజీల అత్యున్నత పురస్కారాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ప్రదానం చేశారు. ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి భారత్, 14 పసిఫిక్ ద్వీప దేశాల మధ్య కీలక శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి మోదీ తన తొలి పర్యటన సందర్భంగా ఆదివారం పపువా న్యూ గినియాకు చేరుకున్నారు. పాపువా న్యూ గినియా భారతదేశానికి అపూర్వమైన గౌరవం ప్రధానమంత్రి మోదీకి అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసిందని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. దీనిని పాపువా న్యూ గినియా గవర్నర్ జనరల్ సర్ బాబ్ దాడే ఆయనకు బహుకరించారు. పసిఫిక్ ద్వీప దేశాల ఐక్యతకు, గ్లోబల్ సౌత్ కారణానికి నాయకత్వం వహించినందుకు పాపువా న్యూ గినియా ప్రధాని కంపానియన్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ లోగోహును ప్రదానం చేసింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సహా పీఎన్‌జికి చెందిన చాలా తక్కువ మంది నాన్‌రెసిడెంట్లు ఈ అవార్డు అందుకున్నారని పేర్కొంది. ఫిజీ ప్రధాని సితివేణి రబుకా కూడా మోదీకి దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేశారు. పలావు ప్రజలకు అత్యంత ముఖ్యమైన సాధనాల్లో ఒకటైన ఎబాకల్‌ను విప్‌లు మోదీకి బహూకరించారు.

## సూడాన్‌లో వారం రోజుల కాల్పుల విరమణ ప్రారంభం

సుడాన్‌లో పోరాడుతున్న పక్షాలు ఏడు రోజుల మానవతావాద కాల్పుల విరమణ కోసం ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని యునైటెడ్ స్టేట్స్, సౌదీ అరేబియా తెలిపాయి. జెడ్డాలో శనివారం చర్చల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. సైన్యాధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా అల్-బుర్హానన్, ఆయన మాజీ డిప్యూటీ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లో ఇరువురి ప్రతినిధులు ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాన్సాస్ సిటీ బార్‌లో కాల్పులు: ముగ్గురు మృతి

అమెరికాలో వీకెండ్స్‌లో కాల్పుల ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. దాదాపు ప్రతి వారాంతంలోనూ ఏదో ఒక చోట ఎక్కడో ఒకచోట కాల్పుల ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఘటనల్లో పలువురు మృతిచెందుతున్న ఘటనలు సర్వసాధారనమవుతున్నాయి. కాగా, తాజాగా ఆదివారం కాన్సాస్ సిటీ బార్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు.  మరో ఇద్దరు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.